ఈనాడు, కాకినాడ: దుర్గాదేవీ నమోస్తుతే అంటూ విజయ రూపిణిని భక్తులు కొలుస్తారు. జ్ఞానం, ఐశ్వర్యం, శక్తి స్వరూపాల సమాహారమే జగన్మాత. మనలో ఉన్న బలహీనతలను అధిగమించి శక్తిని మేల్కొలిపి ముందడుగు వేయాల్సిన తరుణమిది. అమ్మవారు అందించే జీవన సూత్రాలు, మంచి- చెడులను బోధిస్తున్నాయి. ఈ దసరా వేళ.. ఆ ఆయుధాల విశేషాలేంటో చూద్దామా.

# మీలోనూ ఉంది ఆ శక్తి



**1 శంఖం**

**"సంతోషానికి చిహ్నం.. శంఖ ధ్వని నిత్య సంతోషులుగా జీవకోటిని జీవించమని ప్రేరేపిస్తోంది."**

● ఉమ్మడి జిల్లాలో 19.61 లక్షల కుటుంబాలు ఉన్నాయి. కొవిడ్..ఆ తర్వాత వైకాపా గతి తప్పిన పాలనతో వ్యవస్థలు దెబ్బతిన్నాయి. చాలా కుటుంబాల్లో సంతోషం కరవు. విజయాలు వరించాలని, కష్టాలు తీరి జీవనం సాగాలన్నది అందరి ఆకాంక్ష.

**2 విల్లు**

**"గురి తప్పని లక్ష్యానికి చిహ్నం.. వెనుకడుగు వేయకుండా ముందుకు సాగితే అన్నీ విజయాలే."**

● ఉమ్మడి జిల్లాలో ప్రాథమిక నుంచి డిగ్రీ వరకు 9.04 లక్షల మంది ఉన్నారు. నిరుద్యోగులూ లక్షల్లోనే. స్వయం ఉపాధి అవకాశాలకు కృషిచేయాలి.

**3 త్రిశూలం**

**"ధైర్యానికి ప్రతీక.. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అవరోధాలు తొలగిస్తుంది."** ● 2011 గణన ప్రకారం ఉమ్మడి తూర్పులో మహిళలు 28.28 లక్షల మంది. అనేకచోట్ల ఇంటా బయటా వేధింపులు ఎదురవుతున్నా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నారు. అన్నిరంగాల్లోనూ రాణిస్తున్నారు. తలచుకుంటే ప్రతి స్త్రీ ఓ శక్తిస్వరూపమే. ఆమెకు ఆమే సాటి.

**4 ఖడ్గం**

**"పదునైన జ్ఞానానికి నిదర్శనం. దుర్గుణాలను నిర్మూలిస్తుంది.'**

● యువత గంజాయి, మత్తు వ్యసనాలకు బానిసలై, నేర చరిత వైపు వెళ్తూ జీవితాలు నాశనం చేసుకుంటున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వాస్తవ ప్రపంచంలో జీవించి, సన్మార్గంలో కష్టపడి రాణిస్తే అయినవారికి ఆనందం మిగిల్చినట్లే.

**సుదర్శన చక్రం 5**

**"ధ్రుడ సంకల్పానికి, ధర్మాచరణకు ప్రతీక. ఎలాంటి ఆపదలు ఎదురొచ్చినా ఎదుర్కోవాలని సూచిస్తోంది."**

● వరదలు వంటి విపత్తులు వెంటాడే గోదావరి, సాగర తీర ప్రాంతాలివి.. ఆపదలను ధైర్యంగా ఎదుర్కొంటున్నా సాంత్వన చేకూర్చే చర్యలు ప్రభుత్వం నుంచి ఊపందుకోవాలి.

**కమలం 6**

**'త్యాగానికి చిహ్నం. మట్టిలో మాణిక్యంలా, బురదలో పుట్టిన కలువలా వికసించాలని అర్థం."**

● మన వద్ద శ్రామికులు 21.7 లక్షలు ఉన్నారు. అందులో వ్యవసాయ కార్మికులు 13.49 లక్షలు, వ్యవసాయేతర 8.2 లక్షలు. యువత ఆయా రంగాల్లో ముద్ర వేస్తున్నారు.

**ఓం 7**

**ఈ గుర్తులో సర్వశక్తులు ఉన్నాయి.**

● మనవద్ద నాలుగు విశ్వవిద్యాలయాలు, 30 ఇంజినీరింగ్, నాలుగు వైద్య కళాశాలలు, 29 డిగ్రీ కళాశాలలు, 19 వృత్తివిద్యా కళాశాలలు, 224 జూ.. కళాశాలలు ఉన్నాయి. ప్రాథమిక విద్య నుంచి హైస్కూలు వరకు 6,135 బడులు ఉన్నాయి. ఇవన్నీ జ్ఞానాన్ని పెంచే ప్రాంగణాలే.. ఇక్కడి నుంచే సన్మార్గం దిశగా అడుగులు పడాలి.

**గద 8**

**"బలం, విధేయత, ప్రేమ, భక్తికి ప్రతీక.."**

● కక్షలు వీడి సామరస్యంగా సాగితే అంతా ప్రశాంతమే. కొందరు ఆక్రమణలకు, అక్రమ తవ్వకాలకు తెగబడడం సమస్యగా మారింది. ప్రేమానురాగాలు వెల్లివిరియాలని, శాంతియుత వాతావరణం నెలకొనాలన్నది అందరి ఆకాంక్ష.

☛ దుర్గమ్మ నుంచి గ్రహించాల్సినవి ఎన్నో

☛ నేడు దసరా పండగ

**9 హస్తాలు** అభాగ్యులకు అభయాన్ని ఇస్తాయి. చెడునూ నిర్మూలిస్తాయి. మనం గ్రహించాల్సింది ఇదే.

**సింహం 10** శౌర్యానికి ప్రతీక. సందర్భంబట్టి ధైర్య, పరాక్రమాలను ప్రదర్శించాలి.

## బాధ్యతగా ఎమ్మెల్సీ ఓటరు నమోదు

సాంబమూర్తినగర్, కాకినాడ నగరం: పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం బాధ్యతగా చేపట్టి, అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సూచించారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జులతో సమావేశం నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి శ్రేణులు కృషిచేయాలన్నారు.

**నేడు ఐక్యత సభ:** సాంబమూర్తినగర్: కాకినాడ అంబేడ్కర్ భవన్‌లో నేడు మాలల సభ జరుగుతుందని తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు అప్పారావు తెలిపారు.

# భక్తుల ఇక్కట్లపై కన్ను



సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

**అన్నవరం, న్యూస్‌టుడే:** అన్నవరం సత్యదేవుని ఆలయం వద్ద పర్వదినాల్లో తీవ్ర రద్దీ ఉంటుంది. కమాండ్ కంట్రోల్ రూంలో సీసీ కెమెరాలను అధికారులు, సిబ్బంది పర్యవేక్షిస్తుంటారు. ఇకపై రాష్ట్ర సచివాలయంలో ఉన్న రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) ద్వారా కూడా అధికారులు కన్నేయనున్నారు. ఈ ఆలయంలోని సుమారు 250 సీసీ కెమెరాలను ఆర్టీజీఎస్‌తో అనుసంధానం చేశారు. ఉత్సవాలు, ఇతర రద్దీ వేళల్లో సచివాలయం నుంచి పర్యవేక్షణ ఉంటుంది. పిఠాపురం, సామర్లకోట, అంతర్వేది, వాడపల్లి ఆలయాల్లో సీసీ కెమెరాలు ఆర్టీజీఎస్‌తో సంధానం కానున్నాయి.

**సలహాలకు బాక్సులు**

అన్నవరం ఆలయంలోని అన్ని విభాగాల వద్ద ఫిర్యాదు పుస్తకాలను 2017లో ఏర్పాటు చేశారు. వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకునేవారు. 2020 తర్వాతి నుంచి వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సలహా బాక్సులు ఏర్పాటుచేయనుంది. వీటిపై ఈవో ఫోన్‌నంబరు, మెయిల్ చిరునామా ఇతర వివరాలు ఉంటాయి. రాష్ట్రస్థాయిలోనూ ప్రత్యేకంగా వాట్సాప్ నంబరును దేవాదాయశాఖ త్వరలోనే తీసుకురానుంది.

# దరఖాస్తు దశలోనే.. ఒత్తిళ్లు

☛ 413 మద్యం దుకాణాలు.. 11,562 దరఖాస్తులు

☛ కొన్నిచోట్ల సిండికేట్ల మాయాజాలం

**కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** రాజకీయ ఒత్తిళ్లు, సిండికేట్ల మాయాజాలం, ఎక్కడికక్కడ పైరవీలు.. మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తుల దశలోనే చక్రం తిప్పారు. ఆఖరిరోజైన శుక్రవారం ఒకటే హడావిడి. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఆగలేదు.. ఇంకొందరు నేతలు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా వ్యవహరించారు. కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో తక్కువ దరఖాస్తులు రావడమే ఇందుకు నిదర్శనం.



కాకినాడ నార్త్ ఎక్సైజ్ స్టేషన్‌లో దరఖాస్తుదారుల సందడి

**ఇదీ దరఖాస్తుల తీరు**

| జిల్లా | కేటాయించిన దుకాణాలు | దాఖలైన దరఖాస్తులు |
|---|---|---|
| కాకినాడ | 155 | 3,204 |
| అంబేడ్కర్ కోనసీమ | 133 | 3,990 |
| తూర్పుగోదావరి | 125 | 4,368 |

**ఎక్కువ, తక్కువ ఎక్కడంటే..**

తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా 125 దుకాణాలకు 4,368 దరఖాస్తులొచ్చాయి. ఈ జిల్లాలో 34వ దుకాణానికి తక్కువగా 12 రాగా ఎక్కువగా 54వ దుకాణానికి 67 వచ్చాయి. ☛ కాకినాడ జిల్లాలో 155 దుకాణాలకు 3,204 దరఖాస్తులు రాగా, 67వ నంబరుకు తక్కువగా 10, ఎక్కువగా 132కు 43 దరఖాస్తులు వచ్చాయి. ☛ కోనసీమలో 133 దుకాణాలకు 3,990 దరఖాస్తులు వచ్చాయి. 122కు తక్కువగా 12, ఎక్కువగా 39వ నంబరు దుకాణానికి 53 వచ్చాయి.

**రాజకీయ పైరవీలు**

కొన్ని నియోజకవర్గాల్లో దరఖాస్తులు వేయకుండా అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో ప్రైవేటు మద్యం దుకాణాలు నిర్వహించి, వాటిని వైకాపా పాలనలో ప్రభుత్వ దుకాణాలకు అద్దెకిచ్చిన కొందరు వ్యాపారులు కూడా చక్రం తిప్పారు. ఇప్పుడు లైసెన్సులు పొందినా, నిర్వహణకు అద్దె దుకాణాలు దొరక్కుండా.. దరఖాస్తులు వేయకుండా చేశారనే విమర్శలు ఉన్నాయి. దుకాణాలు కావాలంటే తమకు కొంత వాటా ఇవ్వాలంటూ, వారిని దారిలోకి తెచ్చుకుంటున్నారనే వాదన బలంగా ఉంది.

**14న లాటరీ, 16న విక్రయాలు..**

మూడు జిల్లాల పరిధిలో 413 దుకాణాలకు 11,562 దరఖాస్తులొచ్చాయి. ప్రభుత్వానికి రూ.230.42 కోట్ల మేర లైసెన్స్ ఫీజు కింద ఆదాయం సమకూరనుంది. శని, ఆదివారాలు దరఖాస్తులు పరిశీలిస్తారు. 14న కాకినాడ, కోనసీమ జిల్లాల కలెక్టరేట్లలో లాటరీ పద్ధతిన ఎంపిక చేస్తారు. సోమవారం ఉదయం 7 నుంచి ప్రక్రియ ప్రారంభిస్తారు. దరఖాస్తుదారులు ఎంట్రీ పాస్‌తో పాటు ఓటరు గుర్తింపుకార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్టు/బ్యాంకు పుస్తకం/ఆధార్/ ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఉంటేనే అనుమతిస్తారు. 16 నుంచి కొత్త దుకాణాల్లో మద్యం విక్రయాలుంటాయి.

## ప్రత్యేక కౌంటరులో వంటనూనెల విక్రయాలు



పరిశీలిస్తున్న డీఎస్‌వో ప్రసాద్

*కాకినాడ కలెక్టరేట్:* కాకినాడ బస్టాండుకు దగ్గర రైతుబజారులోని ప్రత్యేక కౌంటరులో శుక్రవారం నుంచి తక్కువ ధరకు వంటనూనెల విక్రయాలు ప్రారంభించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ ప్రసాద్ వినియోగదారులకు రాయితీ వంటనూనెలు అందజేశారు. శనివారం నుంచి నగరంలోని గాంధీనగర్ రైతుబజారుతో పాటు కొన్ని టోకు దుకాణాలు, మాల్స్ వద్ద లీటరు పామాయిల్ రూ.110కు, లీటరు సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124కు విక్రయిస్తారని చెప్పారు. పెద్దాపురం రైతుబజారుతో పాటు పట్టణాలు, మండల కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్లలోనూ అమ్ముతారన్నారు.

# అంగన్‌వాడీలకు 'యాప్' సోపాలు

**సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే:** అంగన్‌వాడీ సిబ్బందిని యాప్‌ల సమస్య వెంటాడుతోంది. ప్రభుత్వం సమకూర్చిన చరవాణుల్లో వివరాల నమోదుకు నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్రానికి చెందిన సంపూర్ణ పోషణ యాప్‌లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, అందిస్తున్న ఆహారం ఇతర వివరాలు నమోదు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దీని పేరును బాల సంజీవనిగా మార్చారు. దాదాపు ఇవే వివరాలు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పోషణ్ ట్రాకర్ యాప్‌లోనూ నమోదు చేస్తున్నారు. తాజాగా అదనపు వివరాలు జత చేయాల్సి రావడంతో గంటల తరబడి సమయం వృథా అవుతుందని వాపోతున్నారు.



కేంద్రంలో చిన్నారులు

| | |
|---|---|
| మొత్తం కేంద్రాలు: 1,986 | గర్భిణులు 10,573 |
| ప్రాజెక్టులు: 9 సెక్టార్లు: 78 | |
| 0-6 వయసు పిల్లలు: 1,05,996 | బాలింతలు: 11,610 |

**ఫొటోలు, ఓటీపీలతో గందరగోళం..**

కొత్తగా వచ్చిన మార్పుల ప్రకారం పోషణ్ ట్రాకర్ యాప్‌లో పిల్లలకు గుడ్లు, పాలు ఇచ్చేటప్పుడు ఫొటోలు తీయాలి. గర్భిణులు, బాలింతలకు టీహెచ్‌ఆర్(టేక్ హోమ్ రేషన్) కింద సరకులు ఇచ్చేటప్పుడు వారి ఆధార్, వివరాలు నమోదు చేసి, ఫొటో అప్‌లోడ్ చేయాలి. అప్పుడు వారి చరవాణికి ఓటీపీ వెళ్తుంది. దాన్ని ఎంటర్ చేసిన తర్వాత మిగిలిన ప్రక్రియ పూర్తవుతుంది. అంతా అయ్యాక లబ్ధిదారుకు సరకులు పంపిణీ చేస్తారు. దీనికోసం సుమారు 20 నిమిషాలు పడుతుంది. కొంతమందికి సొంతంగా చరవాణులు లేకపోవడం, ఉన్నా తీసుకురాకపోవడం, చరవాణికి ఆధార్ అనుసంధానం కాకపోవడంతో సవాలుగా మారిందని అంగన్‌వాడీ సిబ్బంది వాపోతున్నారు.

**సిగ్నల్ లేకపోతే అంతే..**

కొన్ని ప్రాంతాల్లో నెట్‌వర్క్ సిగ్నల్ సరిగా లేక సకాలంలో నమోదు చేయలేకపోతున్నామని సిబ్బంది చెబుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం సమకూర్చిన చరవాణులు అంతంత మాత్రంగానే పనిచేస్తున్నాయని వాపోతున్నారు. ప్రభుత్వం సమకూర్చిన 2జీబీ డేటా సరిపోవట్లేదని, సొంత చరవాణులు ఉపయోగించాల్సి వస్తుందని అంటున్నారు. సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు. దీనిపై ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణను సంప్రదించగా సమస్య తమ దృష్టికి వచ్చిందన్నారు. ఉన్నతాధికారులకు వివరిస్తామన్నారు. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.



**'అమ్మ' అవతారాలు.. అతివలకు అలంకారాలు**

కాళికాదేవి, కనకదుర్గ, గాయత్రీమాత.. ఇలా ఆదిపరాశక్తి అవతారాలను తమ వేషధారణలో గుర్తుచేస్తున్నారీ యువతులు.. సాక్షాత్తూ దేవతామూర్తులే దిగి వచ్చారా అన్న రీతిలో కనిపించారు.. దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం మహర్నవమి పురస్కరించుకుని పెద్దాపురం పద్మనాభకాలనీకి చెందిన మహిళలు, యువతులు తలపై కలశాలతో ఊరేగింపుగా మరిడమ్మ ఆలయానికి తరలివచ్చారు. ముందు భాగాన పలువురు యువతులు ఆదిపరాశక్తి రూపాల వేషధారణలతో నడుస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

## 52 పంచాయతీల్లో సౌకర్యాల కల్పన

'ఎక్స్'లో వెల్లడించిన పవన్‌కల్యాణ్

**ఈనాడు, అమరావతి:** పిఠాపురం నియోజకవర్గంలో ప్రజలకు వివిధ సౌకర్యాల కల్పనకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. నియోజకవర్గం మూడు మండలాల పరిధిలోని 52 గ్రామ పంచాయతీల్లో పాఠశాలలు, వైద్యశాలలు, వసతి గృహాలు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితరాలకు సంబంధించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కాకినాడ కలెక్టర్‌కు ఉప ముఖ్యమంత్రి ఇటీవల సూచించారు. ఈ మేరకు పిఠాపురం, యు.కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల్లోని గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి సమస్యలు గుర్తించి నివేదికలు రూపొందిస్తున్నారు. ఇదే విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శుక్రవారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. నివేదికలు పరిశీలించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఉప ముఖ్యమంత్రి తగు చర్యలు తీసుకుంటారని ఆయన కార్యాలయం అధికారులు తెలిపారు.

# చందాకు వచ్చి.. మత్తు మందు చల్లి

## 50 గ్రాముల బంగారం చోరీ

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుంటూ.. సేవ పేరుతో తలుపుతడతాడు. మత్తు మందు చల్లి ఉన్నదంతా ఊడ్చేస్తాడు. కాకినాడ మూడో పట్టణ ఎస్సై సాగర్‌బాబు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక సినిమా రోడ్డు, నెల్లిఅప్పన్న సెంటర్‌లోని ఓ బహుళ అంతస్తు భవనంలో పోతుల నాగేశ్వరరావు, భార్య మంజశ్రీ పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. దసరా సెలవుల కారణంగా పిల్లలు బంధువుల ఇంటికి, భర్త వ్యాపారం నిమిత్తం బయటకు వెళ్లారు. గురువారం మధ్యాహ్నం మంజశ్రీ ఒక్కరే ఇంట్లో ఉన్నారు. టోపీ, మాస్క్ పెట్టుకుని ఓ వ్యక్తి వచ్చాడు. స్వచ్ఛంద సేవా సంస్థకు చందా అడిగాడు. ఆమె లేవని చెప్పడంతో దాహంగా ఉంది, మంచినీళ్లు అడిగాడు. తెచ్చేందుకు ఆమె లోపలకు వెళ్లగా మత్తుమందు చల్లాడు. ఆమె పడిపోవడంతో ఆమె ఒంటిపై ఉన్న బంగారంతో పాటు బీరువాలోని ఆభరణాలు, వస్తువులు చోరీ చేశాడు. 50 గ్రాములు బంగారం, 500 గ్రాములు వెండి, నగదు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నామని పోలీసులు చెబుతున్నారు.


మంచంపై చెల్లాచెదురుగా వస్తువులు

# పరాశక్తి పాహిమాం

పిఠాపురం, న్యూస్‌టుడే: దసరా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి 18 శక్తి పీఠాల్లో రెండు మన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉండటం విశేషం. దుర్గామాతను నెలకొల్పి నేడు పదో రోజు శనివారం ఆయా ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పిఠాపురం పాద గయ క్షేత్రంలో పదో శక్తి పీఠం పురుహూతిక అమ్మవారికి విశేష పూజలు జరుగుతున్నాయి. నేడు విఘ్నేశ్వర పూజ, శత చండీయాగ సంకల్పం, చండీ పారాయణ, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. సహస్ర పుష్పార్చనలు, నీరాజన మంత్రపుష్ప చతుర్వేద స్వస్తి, దర్బారుసేవ కార్యక్రమాలు వేదపండితుడు బ్రహ్మశ్రీ ద్విభాష్యం సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు, కర్ణాటక, మహారాష్ట్ర, కలకత్తా నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. పూజల్లో పాల్గొనేందుకు సుమారు 20 వేల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉంది.


పురుహూతిక అమ్మవారు

# ప్రైవేటు గుమస్తా ఆత్మహత్య

మసీదుసెంటర్(కాకినాడ): ఉరేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన కాకినాడలో జరిగింది. పోలీసులు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక దేవాలయంవీధి కొమ్మిరెడ్డివారివీధికి చెందిన విశాకోటి శివకుమార్(28) ఓ కార్ ట్రావెల్స్‌లో గుమస్తాగా పనిచేస్తున్నారు. రెండేళ్ల క్రితం వివాహమైంది. కుటుంబ కలహాలతో ఏడాదిగా భార్యాభర్తలు వేర్వేరుగా ఉంటున్నారు. శివ ప్రస్తుతం తల్లిదండ్రులతో ఉంటున్నారు. గురువారం రాత్రి తన గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. కుటుంబసభ్యులు ఎంత పిలిచినా తీయలేదు. బద్దలు కొట్టి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించారు. అపస్మారకస్థితిలో ఉన్న అతన్ని జీజీహెచ్‌లో చేర్చారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీనిపై కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.







# EENADU Classifieds

## AGRI BUSINESS

### POULTRY

VSAP De oiled rice bran (DOB) పౌల్ట్రీ ఫీడ్ 13,500/టన్నుకు అందు బాటులో ఉంది. సంప్రదించండి: 9246524659

## AUTO

### VEHICLES FOR SALE

2017 మోడల్ (August) Toyota Fortuner, High-end మోడల్, ఆటోమేటిక్, బండి నెంబర్: AP05 EC 1111, వైట్ కలర్, షోరూమ్ మెయింటెనెన్స్ కారు అమ్మకమునకు కలదు. ✆ 94418 15973, 93951 33359.

## BUSINESS SERVICES

### WANTED DEALERS/AGENTS

WANTED DEALERS AND DISTRIBUTORS — BHARAT ASSAM TEA వారి దసరా శుభాకాంక్షలు — Bharat Premium Gold Tea — Bharat Dust Tea — SP AGENCIES Cell: 98661 44985, 79815 30158

## FINANCIAL SERVICES

మీకు అవసరమైన అన్ని రకముల లోన్స్ ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాలోనైనా ఎక్కడైనా లోన్స్ ఇప్పించబడును మరియు లోన్స్ ఇప్పించుటకు ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. సంప్ర॥ శ్రీ సంతోషిమాత లోన్స్ కన్సల్టింగ్ సర్వీసెస్, చిన్నబజార్ రోడ్, కత్తెరవీధి జం॥, శ్రీకాకుళం. ✆ 9701157111, 9063568387.

## INDUSTRY

### MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్సులు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్స్ సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

## PERSONAL INTEREST COURSES

GST and Accounts free demo Experienced Facultiesతో ఇవ్వబడును. Interest ఉన్నవారు సంప్ర: KR Tech Solutions. Cell: 82477 17876.

## PEOPLE CARE

విష్ణుప్రియ హోమ్‌కేర్ సర్వీస్ - రిలయన్స్ బంక్ వెనుక భీమవరం. పెద్ద వయస్సు వారికి, బెడ్ మీద ఉన్న పేషెంట్లకు సేవాభావంతో పనిచేయుటకు, బేబీ కేర్, వంటపని నమ్మకం కలిగిన వర్కర్స్ పంపగలము. ✆ 77939 85552, 95730 63504.



## REAL ESTATE

### GENERAL

కమర్షియల్ స్థలములు అమ్మకం. రాజమండ్రి కార్పొరేషన్ పరిధిలో కోలమూరు ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి చేర్చి 176 చ॥గ॥, 323 చ॥గ॥, 800 చ॥గ॥ల స్థలములు అమ్మకం. ✆ 90003 39911.

కంటైనర్ హౌస్ 40x8 కొలతలు ఇంటీరియర్ Ready to Use అన్ని వసతులు కలది అమ్మకానికి కలదు. Contact: 93463 35296, 93475 67631.

ఫ్లాష్ ఫ్లాష్... కాకినాడ సరౌండింగ్‌లో అతితక్కువ బడ్జెట్ నుండి మూడు కోట్లు బడ్జెట్ వరకు సైట్లు, ఇండిపెండెంట్ హౌస్‌లు మరియు అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ సైట్లు మరియు షాప్‌లు, బిల్డింగ్లు వ్యవసాయ భూమి అమ్మకమునకు కలవు. & (తెలంగాణలో కూడా ఎక్కడైనా సైట్లు కావాలంటే సంప్రదించండి). ✆ 62814 50538/ 99899 30884.

### FLAT FOR SALE

#### AMALAPURAM

అమలాపురం పట్టణం, బూపయ్యఅగ్రహారం దగ్గర తూర్పు & ఉత్తరం facing 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 92 46 69 33 87, 98 48 99 29 41.

FLATS FOR SALE — Amalapuram 2BHK East Facing Flats Ready to Occupy with 100%Vasthu, 100' Road Facing Building. SBI Approved RERA Project. Cont: 80196 00487

#### KAKINADA CITY

2 BHK Luxury Flats Ready to Occupy, No GST. Near to Subhamkethan School, Trust Hospital, Sarpavaram, Kakinada. ✆ 97010 01555, 89773 11112.

★కాకినాడ సిటీలో 2 BHK/ 3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ - రమణయ్యపేట 80 అడుగుల మెయిన్‌రోడ్ (శ్రీ గ్యాస్ ఏజెన్సీ రోడ్) & విద్యుత్‌నగర్, సురేష్‌నగర్, Opp: APSP. ✆+91 94937 41669.★

కాకినాడ, ఆశ్రమ్ పబ్లిక్ స్కూల్ Opp కిరిటీస్ ఎలైట్ న్యూ అపార్ట్‌మెంట్‌లో 5th ఫ్లోర్ ఫ్లాట్ నెం.402, 3 BHK అమ్మకానికి కలదు. కార్ పార్కింగ్ కలదు. ✆ 99488 93339.

Kkd, మధురానగర్, గోకులం దగ్గర, KSN AVE నందు న్యూ 3 HK, E/F లగ్జరీ ఫ్లాట్స్ 1450 sft, Rs.4,500/- sft, SBI, HDFC, ICICI లోన్ సౌకర్యం, RERA Approved ✆ 99890 95505, 86886 50420..

★★★కాకినాడలో 150 గజాలు ఇండివిడ్యువల్ హౌస్ కేవలం 55 లక్షలకే ★ APSP దగ్గరలో KAUDAలో Plots గజం 14,900 మాత్రమే ★ బ్యాంక్ లోన్ కలదు. ★ 97044 25384 ★

కాకినాడ, FCI కాలనీ, రమణయ్యపేట లైఫ్‌లైన్ హాస్పిటల్ దగ్గర 3 BHK N/F & S/F అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ క్వాలిటీ కన్‌స్ట్రక్షన్‌తో అన్ని వసతులతో, అందుబాటు ధరకే అమ్మబడును. ✆ 92474 61155, 84990 95062.

2 & 3 లగ్జరీ ఫ్లాట్స్ - 3 మాత్రమే కలవు. కాకినాడ, బాలాజీచెరువు సెంటర్, పింఛిప్రోలు వారి వీధి, కాటూరి రెసిడెన్సీ నందు క్వాలిటీ కన్‌స్ట్రక్షన్‌తో అందుబాటు ధరకే అమ్మకం. రెడీ టు ఆక్యుపై. ✆ 98480 47799.

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం. 6, వంటపాకల మెయిన్‌రోడ్‌కి చేర్చి E/F స్థలంలో కట్టిన తూర్పు, పడమర ఫేసింగ్ గల 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలదు. (రెడీ టు ఆక్యుపై). ✆ 90322 01223, 99489 44474.

కాకినాడ, కొండయ్యపాలెం, కొత్త బ్రిడ్జి మిలటరీ రోడ్‌కి దగ్గరలో 2000 sft ఇండివిడ్యువల్ 1st ఫ్లోర్ ఫ్లాట్ అమ్మబడును. తూర్పుఫేసింగ్ 3 BHK సంప్ర: సాయిబాబా, 99899 41785.

రెడీ టు ఆక్యుపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800 Sft. ఈస్ట్ & సౌత్ ఫేసింగ్, సెమి డీలక్స్ న్యూ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Cont: 99890 32029, 96403 29999.

FLAT FOR SALE — కాకినాడ, జనచైతన్యనగర్‌లో అపార్ట్‌మెంట్ నందు 2BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి. 98498 85379, 94906 04074

#### KAKINADA RURAL

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం.6 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. (రెడీ టు ఆక్యుపై). ✆ 93973 22233.

#### RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి, గణేష్‌నగర్‌లో 2018లో కన్‌స్ట్రక్షన్ చేసిన అపార్ట్‌మెంట్‌లో 2 BHK East & West ఫేసింగ్ Flats 1050 sftతో 32 లక్షలకే అమ్మకం. ✆ 98850 81813.

దసరా ఆఫర్. 5 గ్రా.ల గోల్డ్ ఫ్రీ. రాజమండ్రిలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న లగ్జరీ Flats Sft. 2,900/- నుండి 5,600/-, ఓపెన్ ప్లాట్స్ గజం 6,000 నుండి 28,000 వరకు. ✆ 89889 84333.

FLAT FOR SALE — రాజమండ్రి, మోరంపూడి జంక్షన్, హనుమాన్ నగర్ నందు "చైతన్య హైట్స్" లగ్జరీ గ్రూప్ హౌస్‌నందు 1240 sft. గల 2 BHK, E/F ఫ్లాట్స్ 101 & 401 అమ్మబడును. Ready to Occupy. Cont: 98482 66405

#### RAJAMAHENDRAVARAM RURAL

Rjy, కొంతమూరు-కాతేరు రోడ్‌లో బసమ్మ కాలనీ మెయిన్‌రోడ్‌కు చేర్చి 2 BHK, W/F, 1200 Sft. & N/E, 1100 Sft., & N/F, 1100 Sft. ఫ్లాట్స్ అమ్మబడును. Sft. 2,499/-. రెడీ టు ఆక్యుపై. ✆ 92213 34455.

#### GENERAL

3BHK W/F Flat, 2nd Floor, near (Old Mahalakshmi Temple), RJY for sale, Puja, Car prkg, Mod. Kitchen. Cont: 9849431113. No Brokers please.

2BHK Flat - 1200 Sft W/F, 5th Floor B-506 in BRK Royal City; Opp: East Railway Station; Rajahmundry is for Sale. Ph: 96428 00058.

ఫ్లాట్ అమ్మకం — రాజానగరం మండలం, దివాన్ చెరువు గ్రామ పంచాయితీ, చంద్రిక విలాసని ప్రాజెక్ట్, నటభైరవి అపార్ట్‌మెంట్‌లో 8వ బ్లాక్ క్రింది అంతస్తు నందు 1200 చ॥అ॥ల పరిధిలో గల ఫ్లాట్ నెం.801 మరియు 4వ బ్లాక్ లోని క్రింది అంతస్తు నందు 985 చ॥అ॥ల పరిధిలో గల ఫ్లాట్ నెం.401 బ్యాంక్ వేలం ద్వారా అమ్మకం. 79951 98451, 80994 44378

RJY, J.N.రోడ్, వేంకటేశ్వరనగర్, రిషిత గ్రాండ్ హోటల్ దగ్గరలో రెడీ టు ఆక్యుపై 3 BHK, 1525 Sft, E/W ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మబడును. Cont: 93919 11999, 83745 67777.

రాజమండ్రి వెంకటేశ్వర నగర్, మహాలక్ష్మి గుడి వీధి, సుక్షేత్ర పార్క్‌లేన్ అపార్ట్మెంట్ గ్రౌండ్‌ఫ్లోర్ నందు 2140 చ॥అ॥ నార్త్ ఫేసింగ్ ఫ్లాట్ 2 కార్ పార్కింగ్స్‌తో, జిమ్, ఫంక్షన్‌హాల్ వంటి సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. ✆ 84979 68999.

FLAT, PLOT FOR SALE — రాజమండ్రి నుండి ధవళేశ్వరం వెళ్ళేరోడ్డులో హైవేకి దగ్గరగా 3సం॥ల పాతది, 2BHK FLAT 1100 SFT, 2nd ఫ్లోర్ (60L) మరియు కోరుకొండలో DTCP అప్రూవ్డ్ 200 చ॥గ॥ల N/W కార్నర్ స్థలం (20L) అమ్మకమునకు కలవు. 9666 182 301

### HOUSE FOR SALE

#### KAKINADA CITY

కాకినాడ, కొవ్వాడ, సత్యనివాస్ కాలనీలో 207 చ॥గ॥లలో W/F 2 ఫ్లోర్స్ బిల్డింగ్ & మెహర్‌నగర్‌లో GPT ఎదురు రోడ్‌లో 136 చ॥గ॥లలో E/F డ్యూప్లెక్స్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 76600 90990.

కాకినాడ, భానుగుడి, శ్రీరామనగర్, కాపులు వారి వీధిలో ఇండివిడ్యువల్ హౌస్ 220 చ॥గ॥లో గ్రౌండ్ ఫ్లోర్, 1 & 2 ఫ్లోర్, ఫ్లోర్‌కి 2 పోర్షన్ చొప్పున మొత్తం 6 2BHK పోర్షన్లు అమ్మబడును. ✆ 92466 93388.

#### KAKINADA RURAL

కాకినాడ, సర్పవరం జం. దగ్గరగా ప్రకృతి ఆశ్రమం - రమణయ్యపేట రోడ్డులో వాకో గార్డెన్స్‌లో సౌత్ వెస్ట్ 280 గజాల స్థలంలో గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ సెమి కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 98667 84571.

#### RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, J.N.రోడ్ దగ్గరలో N/F, (G+2) 3 ఫ్లోర్లు, మున్సిపల్ అప్రూవ్డ్, అందమైన బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Contact Cell: 86 39 86 81 73.

RJY, రైల్వేస్టేషన్ దగ్గర ధవళేశ్వరం లక్ష్మీనరసింహనగర్‌లో E/N కార్నర్ 110 చ॥గ॥ల్లో G+1 న్యూ బిల్డింగ్, 90 చ॥గ॥ల్లో G+1 న్యూ బిల్డింగ్ అమ్మబడును. Cell: 91335 45699, 99510 29946.

రాజమండ్రి, షెల్టన్ హోటల్ దగ్గర ఈస్ట్ ఫేసింగ్ 124 చదరపు గజాలు 3 ఫ్లోర్లు బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 77996 21242/ 70755 53377.

#### RAJAMAHENDRAVARAM RURAL

కడియం హైస్కూల్ వెనుక 156 చ॥గ॥లలో N/F ఇండివిడ్యువల్ 2bhk న్యూ హౌస్‌లు.. 2, గృహ ప్రవేశానికి రెడీగా ఉన్నవి అమ్మబడును. 80% లోన్ సౌకర్యం. సెల్: 87909 87737, 72729 38888.

#### RAJANAGARAM

BUILDINGS FOR SALE — రాజానగరం సాక్షి ఆఫీసు దగ్గరలో అతితక్కువ రేట్లలో 18 లక్షల నుండి 36 లక్షల వరకు గృహప్రవేశమునకు రెడీగా ఉన్న ఇండ్లు అమ్మకమునకు కలవు. G+1 or డూప్లెక్స్ E/F బిల్డింగ్స్ రూ.41.99 లక్షలు మాత్రమే. 98481 85515, 98484 58424

#### GENERAL

RJY, Konthamuru W/F 92, Kolamuru E/T 183, E/F 145, N/F 145 Sq. Y. GUDA Approved Individual Builds. & Car Parking Ready for Sale. ✆ 97051 07150/ 91338 07442.

పిఠాపురం, మాధవపురం రోడ్డులో BSNL Office దగ్గర 6 సెంట్ల భూమిలో నిర్మించిన గ్రూప్‌హౌస్‌లో 7 Portions 2 BHK 2 Houses, 1 BHK 5 Houses అమ్మకమునకు కలదు. అద్దె ఆదాయం నెలకు 30 వేలు వస్తుంది. Cont: ✆ 91 33 58 01 00, 70 75 75 88 86.

రాజమండ్రిలో RUDA Layoutలో 150 చ॥గ॥ 2 BHK ఇల్లు కేవలం 33 లక్షలు ★ ★ ★ కొప్పూరు ఊరిలో Ruda Layoutలో గజం 9999/-, 90% బ్యాంకు లోన్ సదుపాయం కలదు. ✆ 94913 17063.

కాకినాడ రాయుడుపాలెం, శ్రీరామ్‌నగర్, రోడ్ నెం.3, డోర్ నెం.2-13/2, 156 చ॥గ॥లలో G-1 W/F ఇండిపెండెంట్ బిల్డింగ్ అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. PH: 9014722455, 9391866665.

ధవళేశ్వరం, రాజమండ్రి రూరల్, గొల్లవీధిలో 90 చ॥గ॥ల W/F గ్రౌండ్ ఫ్లోర్ & 1 ఫ్లోర్ బిల్డింగ్ అమ్మకం. జి.ఎస్.మూర్తి. సెల్: 95732 50907.

### LAND FOR SALE

#### KAKINADA RURAL

కాకినాడ నుండి జగ్గంపేట మెయిన్‌రోడ్డుని ఆనుకొని కాట్రావులపల్లి గ్రామం నందు 3 ఎకరముల 15 సెంట్ల మెరక భూమి అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 99633 24555.

#### MANDAPETA

మండపేటలో 80 అ॥ల రోడ్‌కి చేర్చి ఈస్ట్ ఫేసింగ్ 1 ఎకరం 20 సెంట్లు పొలం కళ్యాణ మండపాలకి, కమర్షియల్ బిజినెస్‌కి ఉపయోగపడేది మరియు 6 సెంట్లు స్థలం అమ్మకం. సెల్: 96521 70553.

#### RAJANAGARAM

2 ఎకరాల 80 సెంట్ల పొలం అమ్మబడును. పుణ్యక్షేత్రం దగ్గర G.ఎర్రపాలెం గ్రామంలో నర్సరీ ప్రక్కన పొలం ✆ 96666 68598.

రాజమండ్రి దగ్గర శ్రీకృష్ణపట్నంలో ఫలములు కలిగిన 50 సెంట్లు తోట & 19 సెంట్లు తోట అమ్మకం. ✆ 73311 24579.

#### RAMACHANDRAPURAM

రామచంద్రపురం మండలం, వెల్ల గ్రామంలో రెండు ఎకరముల సాగు భూమి అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 96184 10000.

#### GENERAL

తూ॥గో॥జిల్లా రంగంపేట మండలం మర్రిపూడి గ్రామ పరిధిలో 18 ఎకరములు ఆదాయం వస్తున్న పామాయిల్ తోట 3 బోర్లు, డ్రిప్ సౌకర్యము గల భూమి అమ్మకము. Cont: 95531 15350.

తూ॥గో॥జిల్లా నల్లజర్ల మం॥ పోతవరం గ్రామంలో 4 ఎ॥ 80 సెం॥ లేత పామాయిల్ భూమి & కొయ్యలగూడెం మం॥ పొంగుటూరులో కొయ్యలగూడెం రోడ్‌ను ఆనుకొని 2 ఎ॥ 09 సెం॥ కొబ్బరితోట అమ్మకము. Cont: 98494 38306.

తుని దగ్గర 45 ఎకరాలు పామాయిల్ మొక్కలు పొలం ఎకరం 21L. జగ్గంపేట దగ్గరలో D-ఫార్మ్ ల్యాండ్ 80 Ac & 20 Acs 17 లక్షలు ఎకరా. కొత్తగా నిర్మాణం అవ్వబోతున్న మా అపార్ట్‌మెంట్స్ 1 BHK 18L & 2 BHK 42L. రాజమండ్రి సిటీ, అమలాపురం టౌన్, భీమవరం టౌన్, తణుకు టౌన్. రాగాస్ బిల్డర్స్, Rjy. 95733 53388, 93462 36485.

పొలం అమ్మకం: రామచంద్రపురంనకు 9 కి.మీ., వేళంగికి 10 కి.మీ. మండపేటకు 22 కి.మీ., యానాంకు 22 కి.మీ., కాకినాడకు 24 కి.మీ. దగ్గరగా 8 ఎకరములు ఏకప్రతి పొలం అమ్మకమునకు కలదు. ✆ 98481 33799.

తిరుపతి జిల్లా ఓజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్ల తోట అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 94401 83778.

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం నుండి అట్లపాడు వెళ్లేరోడ్‌లో 1.32 1/2 ఎకరం మరియు తాడేపల్లిగూడెం మండలం, ఆరుళ్ల గ్రామంలో మరంపల్లి రైల్వేగేట్ దగ్గర 1 ఎకరం 1 సెంటు మరియు 26 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకం. ✆ 96763 66695.

### PLOT FOR SALE

#### AMALAPURAM

అమలాపురం, పేరూరుపేట, Y.జంక్షన్‌లో అల్లవరం రోడ్లో ఐదున్నర సెంట్లు స్థలం అమ్మకంకు కలదు. Contact: 98495 66647, 77020 97293.

#### KAKINADA CITY

కాకినాడ, బాలాత్రిపుర సుందరి గుడి ప్రక్కన 111 చ॥గ॥ల (46.6'x21.6') తూర్పు ఫేసింగ్ స్థలం పోష్ లొకాలిటీ నందు క్లియర్ టైటిల్‌తో అమ్మబడును. ✆ 80742 34457, 94371 09558.

కాకినాడ దగ్గర, మాధవపట్నం బ్రిడ్జి దగ్గరలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి ఎదురు వీధిలో 223 చ॥గ॥ (33x60) N/F, W/F స్థలములు అమ్మకం. ✆ 97044 24777, 91542 28777.

కాకినాడ, గాంధీనగర్, అయ్యర్ హోటల్ ప్రక్క వీధిలో 30x51 (170 గ॥లు) కొలతలు గల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 98486 91545, 94927 76409.

#### KAKINADA RURAL

కాకినాడ స్మార్ట్‌సిటీ పెనుగుదురు వంతెన దగ్గర, సంధ్య ఫిజియోథెరపీ కాలేజీ ఎదురుగా 6 ఎకరాల న్యూ వెంచర్‌లో KAUDA అప్రూవ్డ్ లేఅవుట్‌లో ఇండ్ల స్థలములు అమ్మకం (డ్రైనేజీ, కరెంట్, 40 అ॥ల రోడ్లు, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, వాటర్ పైప్‌లైన్ సౌకర్యాలతో) ✆ 73998 99799, 95532 44452.

మాధవపట్నం-రామేశ్వరం 60 అ॥రోడ్డుకి చేర్చి (కొత్త బైపాస్‌కు 0.5 Kmలో) 343 గజాల పడమర ఫేసింగ్ స్థలం అమ్మబడును. ✆ 98667 84571, 90597 31168.

కాకినాడ, వాకలపూడి, రామకృష్ణనగర్ రోడ్డు నెంబర్-7, సిమెంట్ రోడ్డు 30 అడుగులు, W/F 240 చ॥గ॥ (36x60) 1 గజం 13,000. లోన్ సదుపాయం కలదు. ✆ 89788 73030/ 63019 88983.

దసరా శుభాకాంక్షలతో అతితక్కువ ధరలకే పండూరు నందు ఇంటి స్థలములు & వాకలపూడి నందు W/F 304 చ॥గ॥ స్థలము, W/F న్యూ బిల్డింగ్ అమ్మకమునకు కలవు. ✆ 80746 49433.

Kakinada Smart Cityకి అతిదగ్గరలో ADB రోడ్ Jewel City Phase-1 East Face Plot No.262, 161.33 చ॥గ॥ (33x44) స్థలం అమ్మకమునకు కలదు. ✆ 76758 73266, 94924 34970.

#### PEDDAPURAM

సామర్లకోట బళ్ళ మార్కెట్ ప్రాంతంలో డోర్ నెం.6-8-42, పునుగువారి వీధిలో 17000 చ॥గ॥ ఖాళీస్థలం అమ్మకమునకు ఉన్నది. ఆసక్తిగలవారు క్రింద నెంబరుకు సంప్రదించగలరు. ✆ 99896 91968.

#### RAJAMAHENDRAVARAM CITY

Hyd Future City HMDA/ DTCP & RERA Approved Srisailam & Sagar & Vijayawada Highway facing plots available ✆ 96661 82301.

కమర్షియల్ స్థలం అమ్మకము. రాజమండ్రి మెయిన్‌బజార్, టౌన్‌హాల్ రోడ్‌లో, శోభా హోటల్ షాపీ ఎదురుగా సుమారు 250 చ॥గ॥, 30 అడుగుల మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో. Cont: ✆ 98483 76343.

రాజమండ్రి ప్రైమ్ ఏరియాలో హోటల్ షెల్టన్ దగ్గరలో 655 గ॥, మోరంపూడి గౌడన్ లేఔట్‌లో 150 గ॥ అమ్మబడును/ డెవలప్‌మెంట్‌కి ఇవ్వబడును. డైరెక్ట్ పార్టీ సం: 88970 50728.

రాజమండ్రి పేపర్‌మిల్ దాటాక మల్లయ్యపేట దగ్గర ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక 258 చ॥గ॥ల స్థలం అమ్మబడును. ✆ 83320 05084, 90000 54334.

#### RAJAMAHENDRAVARAM RURAL

కోరుకొండలో ఇల్లు కట్టుకొనుటకు రెడీగా ఈస్ట్‌ఫేసింగ్ ప్లాట్స్ కలవు. 140 గజాల స్థలం 10 లక్షలు మాత్రమే. కరెంటు, వాటర్, డ్రైనేజీ 40 అడుగుల రోడ్ కలదు. ✆ 9493222215.

రాజమండ్రి రూరల్, రాజవోలులో కమర్షియల్‌గా ఉపయోగపడే 3 సెంట్లు స్థలము తూర్పు ఫేసింగ్ అమ్మబడును. ✆ 95154 11588.

RJY, కొంతమూరు పప్పుల మిల్లు పక్కన 800 చ॥గ॥గల 3 బిట్లు మెయిన్‌రోడ్‌కి చేర్చి మొదట వీధిలో అమ్మకమునకు లేదా డెవలప్‌మెంట్‌కి కలవు. (నో బ్రోకర్స్). Cont: 98858 55889.

#### RAJANAGARAM

DTCP Plots Sale at ADB రోడ్, Near ADB Road, Elakolanu. ★ E/F Buildings Sale at ADB Road Facing Venture, Rajanagaram, Rajahmundry. ✆ 96408 99117.

#### TUNI

తునిలో GNT రోడ్డుకు 100 అ॥ రోడ్డు ఆనుకొని ఉన్న 1000 చ॥గ॥ కమర్షియల్ స్థలం హోటల్స్, హాస్పిటల్స్‌కు అనువైనది అమ్మబడును. Cont: ✆ 92478 78730, 929200 8889.

#### GENERAL

Ramanayyapeta Bote Club back side South Facing 996 Sq.Y for sale at Kakinada Town. Cont : 9502888549, 9440576925.

*** దసరా 5 డేస్ ఆఫర్, 3 లక్షలకే విశాఖపట్నం మున్సిపాలిటీ వార్డులో ఇల్లు కట్టుకునేలా స్థలం, EMI కలదు. ✆ 7386414017, 7093632399.

నిడదవోలు- పాటిమీద మజీద్ ఖాన్ స్ట్రీట్‌లో ఇళ్ళ మధ్య బిల్డింగ్, షెడ్ నెలకు రూ.8,500/- అద్దె వస్తున్న, 192 చ॥గ॥లలోని స్థలము అమ్మబడును. Contact: 95021 74273.

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం నుండి D.ముప్పవరం రోడ్డునకు చేర్చి నందిబొమ్మ దగ్గర 177.5 చ॥గ॥ స్థలం అమ్మకము. ✆ 96763 66695.

నిడదవోలు, గాంధీనగర్ లయన్స్ కంటి ఆసుపత్రి రోడ్ సూర్య రెసిడెన్సీ నందు డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ E/F 1st Floor అమ్మకమునకు కలదు. Contact No. 94410 37735.

RJY-కొంతమూరు, రాజరాజేశ్వరి గుడి దగ్గరలో E/F 120, S&W కార్నర్ 110 చ॥గ॥ రెసిడెన్షియల్ ఏరియాలో స్థలములు అమ్మకం. Cell: 93916 28686/ 80191 32688.

PLOT FOR SALE — Located in Penuguduru Village. 3rd Bit to Kakinada Main Road. 940 Sq.Yards. Contact: 94402 66478

### WANTED

#### GENERAL

Wanted Site of 400 to 600 SqYds in and Around Prakash Nagar / Dhanavaipeta / Rajahmundry at Low Cost Educational Institution. ✆ 9491606933, 8331888327.

### TO LET

Spacious 3BHK Flat for Rent. West Face- 3rd Floor, Ganga Bhavani Apt., Lalitha Nagar 4th Street, Rajahmundry. Lift & Car Parking Available. ✆ 9849245746.

రాజమండ్రి J.N.రోడ్, వాకర్స్‌రోడ్, 1వ వీధి, JMK రెసిడెన్సీలో అద్దెకు 3 BHK Luxury ఫ్లాట్, W/F, 1st ఫ్లోర్, పూజ గది, లిఫ్ట్ జనరేటర్, మున్సిపల్ వాటర్. Cont: 93955 32032.

## COMMERCIAL

కమర్షియల్‌గా అద్దెకు. మెయిన్ బజార్ టౌన్ హాల్ రోడ్‌లో, Opp శోభా హోటల్ షాపీ, 2 రోడ్స్ కార్నర్‌లో 1st ఫ్లోర్ 2200 Sft. కలిపి/ విడిగా గానీ. 65000/-. Cont: 91484 52699, 98483 76343.

ముమ్మిడివరం, కొమ్మనపల్లి ★హైవే ఫేసింగ్ ★ కమర్షియల్ బిల్డింగ్ బ్యాంకులకు, హాస్పిటల్, ఆఫీసులకు, సెల్ టవర్లకు, హోర్డింగులకు అద్దెకు కలదు. ✆ 98487 23316.

రాజమండ్రి SVG మార్కెట్ Complex, Opp. RTC Bus Complex, 900 Sq. Ft. (1st Floor), 450 Sq. Ft. (Grd. Floor) షాపులు అద్దెకు కలవు. Contact: 94415 94134.

Rjy కోటిపల్లి బస్టాండ్, శివాలయం వీధిలో గ్రౌండ్ ఫ్లోర్ 1100 చ॥గల బిల్డింగ్ బ్యాంకులు, బ్రాండెడ్ వ్యాపార సంస్థలు, సెలూన్, ఫైనాన్స్ కంపెనీలకు షోరూం అద్దెకు ఇవ్వబడును. ✆ 85550 24996.

రాజమండ్రి, దానవాయిపేట, చిన్నగాంధీ బొమ్మ వీధిలో 1st ఫ్లోర్ సుమారు 1700 Sft. బ్యాంకులకు, ఆఫీసులకు అనువుగా పార్కింగ్‌తో అద్దెకు కలదు. Cont: 93932 22082.

## JOBS

Wanted General Manager Operations Manager Good Packages available send CV or Contact: 7032661722.

Required Computer Operator with MS Office knowledge to work in a Distribution Firm in Rajahmundry. Cont: 9 am to 6 pm, ✆ 95507 32122.

Wanted Qualified MBA Graduates for Manager Posts, Operation Theatre Assistants, Sales Manager, Pharmacist, Security Guard in Rajahmundry. ✆ 70130 90264.

మా బ్యాంకింగ్ రిటైల్ Asst. లో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్- 20, టెలికాలర్స్- 30, ప్రోసెసింగ్ మేనేజర్స్- 20, బ్రాంచి మేనేజర్స్- 5, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ వ॥ 23 సం॥లోపు M/F కావలెను. జీతం: 20K-30K, భోజన, వసతి కలదు. ఫోన్ 8639843342.

లేడీ కంప్యూటర్/ ఆఫీసు అసిస్టెంట్ కావలెను. రామకృష్ణ ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రై. లి. నందు ఇంగ్లీషు డ్రాఫ్టింగ్ చేయగల 3 సం||లు ఆఫీసు అనుభవం గల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. (వివాహిత స్త్రీలకు ప్రాధాన్యము). Qul: B.Tech/ BCA/ Polytechnic DCCP. సం: Opp. బోట్‌క్లబ్, కాకినాడ-3, Email id: rkelecworks2003@yahoo.co.in

శ్రీ గిరిధారి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్-2 (Tally), మార్కెటింగ్ మేనేజర్స్-2 మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-5 కావలెను. Ph: 80991 91919.

సుబ్బయ్య హోంకేర్ సర్వీస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ముసలి వారికి సేవచేయుటకు, ఇంటి/ వంటపని, పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు. ✆ 9059654333, 9059754333.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

Hyd లో పనిచేయడానికి వెజ్/ నాన్‌వెజ్ మాస్టర్లు (జీ: 25 వేలు) కటింగ్ మాస్టర్ (జీ: 15 వేలు) హెల్పర్లు భార్యాభర్తలు (జీ: 23 వేలు) కావలెను. ఫ్రీ రూం, భోజనం. మైథిలీ క్యాటరింగ్. 9493931224, 7386951320.

కాకినాడలో కల్పన మిల్క్ షేక్ జ్యూస్ & టీ సెంటర్ నందు "క్యాషియర్" & పార్ట్/ ఫుల్‌టైమ్ పనిచేయుటకు యువతి, యువకులు కావలెను. కల్పన సెంటర్, సినిమా రోడ్, ✆ 93912 36199.

హరేకృష్ణ హోంకేర్. విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. ✆ 96405 28899, 96406 48899.

RJY, ఇన్నీసుపేట, విష్ణు గ్రాండ్ లాడ్జి నందు పనిచేయుటకు మేనేజర్స్ (12 వేలు), రూమ్ బోయ్స్ (10 వేలు) కావలెను. 12 గం॥ డ్యూటీ, హిందీ, ఇంగ్లీషు తెలిసిన రిటైర్ అయిన వారికి ప్రాధాన్యత. సం: 63018 88843.

రాజు న్యూరో హాస్పిటల్, రాజమండ్రి నందు పనిచేయుటకు ★ 2D ECHO టెక్నీషియన్-1 ★ నర్సింగ్ స్టాఫ్-3, ★ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్-2 కావలెను. ✆ 98853 96111.

వైజాగ్ లేడీస్ హాస్టల్ నందు వంట పని చేయుటకు వంట పనివారు ఫ్యామిలి గాని, విడిగా గాని కావలెను. (ఆల్‌రౌండర్) మరియు హాస్టల్ వార్డెన్ కావలెను. Cont: 94934 90100.

రాజమండ్రి మరియు తణుకు ఏరియాలలో ప్రముఖ 2 వీలర్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన Collection Executives కావలెను. Contact No. 81219 70939, 78160 77337.

WANTED — A Well Noted Service Organisation requires CHIEF MANAGERS, MANAGERS — Prefer: 35+ M/F, Rtd/ Working, Govt. / Private Sector. Salary + Incentives T&C Apply. C.V.SATYANARAYANA District Forest Officer (Rtd.) D.No.80-03-01/5, J.N.Road, RJY 94411 23957, 70936 59282

రాజమండ్రిలో గల కోస్టల్ కార్డియాక్ & మెటర్నిటీ సెంటర్ (Dr. బొమ్మిరెడ్డి సుధ గారు) హాస్పిటల్, దానవాయిపేట నందు పనిచేయుటకు అనుభవం గల ANM, GNM, గైనిక్ నర్సులు కావలెను. Ph. No. 0883-2441133/ 98668 41423.

RJY, KKDలలో ప్రముఖ టాయ్స్ షోరూం నందు టాయ్స్ రిపేరు చేయుటకు ITI ఎలక్ట్రానిక్స్ గల టెక్నీషియన్స్ కావలెను. (పార్ట్/ ఫుల్ టైం). Cont: ✆ 91820 02048.

KKD, RJY ప్రముఖ టాయ్స్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్‌బాయ్స్, క్యాషియర్స్, మేనేజర్స్ (F) కావలెను. ✆ 70751 84555.

## ACCOUNTING

సీనియర్ అకౌంటెంట్ దగ్గర వర్క్ చేయుటకు అసిస్టెంట్ అకౌంటెంట్స్ కావలెను. Qlf: డిగ్రీ & టాలీ, కంప్యూటర్ బేసిక్ నాలెడ్జి, రాజమండ్రి లోకల్‌లో ఉన్న ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. ✆ 99664 38377.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5.25 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

youthpage@eenadu.in

# ఈతరం

# పండగ వేళ.. స్టైల్ దండిగా!




**కుర్రకారంటే.. సొగసరులు, సోగ్గాళ్లు... వాళ్ల స్టైల్‌కి మరిన్ని మెరుపులద్దే సందర్భాలు వచ్చేశాయి! కాకపోతే ఈసారి సంప్రదాయంతో చెలరేగిపోవాలి. ఇప్పుడు చెప్పబోతున్నది దసరా, దీపావళి గురించి అని మీకీపాటికే అర్థమై ఉంటుందిగా! చక్కనమ్మలూ, చక్కనయ్యలూ.. అయితే పదండి.. ఈ పండగల వేళ ఎలా మెరిసిపోవాలో తెలుసుకుందాం..**

పండగని శ్రద్ధగా జరిపించేది పెద్దలైతే.. సందడి మాత్రం యూత్‌దే. ఆధునికతకు అంబాసిడర్‌లు అయిన జనరేషన్ జడ్ ఆ వేళ మాత్రం బుద్ధిమంతుల్లా సంప్రదాయ దుస్తుల్లో ఒదిగిపోతారు. అమ్మాయిలు పట్టు పావడాలు, చీరకట్టులో ముస్తాబైతే.. అబ్బాయిలు పంచెకట్టుకి జై కొడుతుంటారు. మరి ఈసారి దసరా, దీపావళికి డబుల్ ధమాకాలా వెలిగిపోవాలంటే ఈ సొగసు సూత్రాలు పాటించాల్సిందే.

### అమ్మాయిలు సంప్రదాయంగా..

టీనేజీ, కాలేజీ అమ్మాయిల నుంచి ప్రౌఢల వరకు పండగ వేళ ఆ కళ ఉట్టి పడటానికి పట్టుచీరలకే ఓటేస్తుంటారు. ఆ పట్టులో వాళ్లు కోరినన్ని రకాలు ఉండనే ఉంటాయి. ఎరుపు, ఆకుపచ్చ, పసుపు.. ఇలాంటి వర్ణాల చీరలకు జతగా క్లాసిక్ రవికెలు ధరించి, వాటికి తగ్గట్టుగా ఆభరణాలు వేసుకుంటే మహాలక్ష్మిలా మెరిసిపోవడం ఖాయం. సౌకర్యంగా ఉండాలి.. స్టైల్‌గా కనిపించాలి.. సంప్రదాయం అనిపించుకోవాలి అని భావించే చక్కనమ్మలు అనార్కలీ సూట్‌కి ఓటేయొచ్చు. వీటికి కాస్త ఎంబ్రాయిడరీ తళుకులు అద్దితే పండగవేళ అందరి చూపూ మీపైనే పడుతుంది. అందులోనూ ఎరుపు, ఆరెంజ్, రాయల్ బ్లూ రంగులైతే మరింత హుందాగా ఉంటాయి. అన్నట్టు ఈ స్టైల్‌కి జుంకాలు పెట్టుకుంటే కాంబినేషన్ అదిరిపోతుంది. సంప్రదాయం, సౌకర్యం రెండూ ఉండాలి అని భావించే భామలు కుర్తాలు ఎంచుకోవచ్చు.

ఈ సమయంలో క్రిస్ప్, ఫ్లేర్డ్, గౌనులా పొడవాటివి ధరిస్తే అందంగా, హుందాగా ఉంటాయి. వీటికి జతగా పలాజో ప్యాంట్లు, రంగురంగుల దుపట్టాలు వేశారంటే పండగని ఒంటికి చుట్టుకున్నట్టే ఉంటుంది. సందడితో పండగకి వన్నె తెచ్చే పడుచు ప్రాయులకు లెహెంగా, చోళీ మంచి ఎంపిక. అచ్చ తెలుగు అమ్మాయిలకైతే లంగా, ఓణీలు ఫేవరిట్. అందులోనూ ఎంబ్రాయిడరీ చేసినవైతే సంప్రదాయ సింగారంలా ఉంటాయి. మరింత రిచ్‌గా కనిపించాలనుకుంటే గాగ్రా చోళీలు ఎంచుకోవచ్చు. ఈ స్టైల్ దుస్తులతోపాటు ముత్యాల హారాలు, వరుసల నెక్లెస్‌లు, స్టేట్‌మెంట్ చెవిరింగులు, పెద్ద పరిమాణంలో ఉండే కఫ్‌లు, దండ కడియాలు ధరిస్తే సొగసులకు నిండుదనం వస్తుంది.



### అబ్బాయిల రాజసం..

అమ్మాయిలతో పోలిస్తే అబ్బాయిలకు ఫెస్టివల్ వార్డ్‌రోబ్‌ని రకరకాల స్టైల్స్‌తో నింపేయడానికి అవకాశం తక్కువే. అయినా ఉన్నవాటితో ప్రయోగాలు చేస్తూ ఎంచక్కా 'దసరా వచ్చిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా..' అంటూ పాడుకోవచ్చు. పండగ అనగానే ప్రతి కుర్రాడికీ గుర్తొచ్చేది కుర్తా పైజమాలే. వీటిపై నెహ్రూ కోట్ ధరించారంటే దీపావళి మతాబులా వెలిగిపోవచ్చు. పైగా ఇవి సంప్రదాయానికి ప్రతీక. ధోతీ ప్యాంట్లు సైతం పండగలు, శుభకార్యాల్లో మగానుభావుల ఎంపికలో ముందుంటున్నాయి. టీనేజీ కుర్రాళ్ల నుంచి మధ్య వయస్కులదాకా ఎవరైనా వీటితో ముస్తాబు కావచ్చు. సాధారణంగా పెళ్లిళ్లలో ఎక్కువగా ధరించే షేర్వాణీలను ఈ దసరా, దీపావళికి కూడా వేసుకుంటే రాజసం ఉట్టిపడుతుంది. ఇందులోనూ ఎంబ్రాయిడరీ చేసినవైతే మరింత రిచ్‌గా కనిపిస్తాయి. వీటికి జతగా లేత రంగు బాటమ్‌వేర్ ధరించారంటే ఆకర్షణ రెట్టింపవుతుంది. ఫ్యాబ్రిక్ విషయానికొస్తే అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా.. ఎవరైనా సిల్క్, కాటన్, షిఫాన్, జార్జెట్‌ని ట్రై చేయొచ్చు. కొట్టొచ్చినట్టు కనిపించాలంటే మాత్రం ముదురు వర్ణాలను ఎంచుకొమ్మని ఫ్యాషన్ గురూలు చెబుతున్నారు.

### ప్రయోగాలకు బోలెడు అవకాశాలు

దసరా, దీపావళి పండగలంటే మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఈ సమయంలోనూ స్టైల్‌తో ఎన్నో ప్రయోగాలు చేయొచ్చు. సిల్క్, ఖాదీ, కలంకారీ, చేనేత కాటన్ ఫ్యాబ్రిక్ అనువుగా ఉంటాయి. వీటితో సౌకర్యం, హుందాతనం రెండూనూ. రెడ్, పికాక్ బ్లూ/గ్రీన్, రాయల్ బ్లూ రంగులు సొగసుల్ని ద్విగుణీకృతం చేస్తాయి. అమ్మాయిలకు పట్టు చీరలు, కుర్తీలు ఎవర్‌గ్రీన్ స్టైల్. ధోతీ లుక్, లాంగ్ కుర్తాలు లేదా కుర్తాలకు జతగా మోజరీలను అబ్బాయిలు వేసుకోవచ్చు. మెటల్ లేదా లెదర్ స్ట్రాప్ వాచీలు ధరిస్తే హుందాగా కనిపిస్తారు.

– షణ్మిత, ఫ్యాషన్ డిజైనర్

## థియేటర్‌లో.. హీరోల్లా..!

హీరో తెరపై విలన్‌తో ఫైటింగ్ చేస్తుంటే.. మనమే అతన్ని చితక్కొడుతున్నట్టు సీట్లో ఎగిరెగిరి పడతాం. హీరోయిన్‌తో డ్యూయెట్ పాడుతుంటే.. ఆ స్థానంలో మన్నల్ని ఊహించుకొని మెలికలు తిరిగిపోతుంటాం. ఈలలు, చప్పట్లు.. అప్పుడే మన ప్రేక్షకుడు అన్న సంగతి మర్చిపోయి థియేటర్‌లోనే నవరసాలూ పండిస్తాం. సినిమాలో హీరో తన పాత్రలో లీనం అవుతాడో, లేదో తెలియదుగానీ ప్రేక్షకుడిగా అన్నీ రక్తి కట్టిస్తాం. అంతవరకు ఓకే. కానీ ఈ అతి శ్రుతి మించితేనే సమస్య మొదలవుతుంది. అలా జరిగినప్పుడే 'మేం సినిమా చూడాలా.. మీ చిందుల్నీ వీక్షించాలా?' అని చిరాకు పడుతుంటారు మిగతా ప్రేక్షకులు. అందుకే మన భావావేశం ఇతరుల ఆక్రోశానికి గురి కాకుండా ఉండాలంటే 'థియేటర్ ఎటికెట్' పాటించాలి. అంటే 'రేసుగుర్రం' సినిమాలో శ్రుతి హసన్‌లా భావోద్వేగాలను మనసులోనే అణచుకొమ్మని కాదుగానీ.. చుట్టూ వందలమంది ఉన్నారని గుర్తుంచుకొని, వాళ్ల ఫీలింగ్స్‌నీ అర్థం చేసుకుని ప్రవర్తిస్తే చాలు. హాలులో లైట్లు ఆర్పేసినా, టైటిల్స్ మొదలైనా.. కొందరు పక్కవాళ్లతో ముచ్చట్లు ఆపరు. ఇంకొందరైతే శుభం కార్డు పడ్డా.. ఆ కబుర్లకు ఎండ్ కార్డు వేయరు. ఆ మాత్రం దానికి థియేటర్‌దాకా వెళ్లడం ఎందుకు? జోరీగలా పక్కవాళ్లకు ఇబ్బంది కలిగించడం ఎందుకు?



ఇంతేనా.. ముందు సీట్లపై కాళ్లు పెట్టడం, సెల్‌ఫోన్‌లో పెద్దగా మాట్లాడడం, పదేపదే లేచి అటూఇటూ తిరగడం.. వీటినే హీరోయిజంగా భావిస్తుంటారు కొందరు. తిన్నా, మాట్లాడినా అతి శబ్దమే ఇంకొందరిది. 'పక్కవాళ్లకి ఇబ్బంది కలుగుతుందనే కామన్‌సెన్స్ కూడా ఉండదు' అని ఎంతమంది అనుకుంటారో! 'ఈ చేష్టలు కేవలం సినిమా చూడటమే కాదు. సమాజం పట్ల మనకున్న దృక్పథాన్ని తెలియజేస్తుంది' అంటారు మానసిక నిపుణులు. ఇతరుల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకోలేకపోవడం, భావోద్వేగాలపై నియంత్రణ లేకపోవడం ఈ తరహా ప్రవర్తనకు కారణం అవుతుంటాయట. సమయానికి థియేటర్‌కి చేరుకోవడం, సెల్‌ఫోన్ మ్యూట్‌లో పెట్టుకోవడం, సినిమా ఆడుతున్న సమయంలో మాట్లాడకపోవడం, చాటింగ్ చేయకపోవడం, ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రవర్తించడం.. ఇవి పాటిస్తే మీకే కాదు.. పక్కవాళ్లకీ సినిమా చూసిన అనుభూతి కలుగుతుంది.

## ఈఫిల్ టవరే.. భాగస్వామి!

'మనుషులు అర్థం చేసుకోవడానికి మాది మామూలు ప్రేమ కాదు.. అగ్గిలాగ స్వచ్ఛమైనది...' అంటున్నారు కొందరు. అలాగని ఆ ప్రేమను గుండెల్లోనే దాచుకోలేదు. ఇష్టపడినదాన్ని పెళ్లాడి ఒక్కటయ్యారు. ఇంతకీ వాళ్లు ఎవర్ని ప్రేమించారు? ఎలా పెళ్లాడారో తెలుసుకుంటే అవాక్కవ్వడం ఖాయం.



- ఎరికా లాబ్రీ అనే అమ్మడు పారిస్‌లోని ఈఫిల్ టవర్‌ని పెళ్లాడింది. పెళ్లికూతురిలా ముస్తాబై వచ్చి, తన దుపట్టాని టవర్‌లోని ఓ ఇనుప దిమ్మెకు చుట్టి సంప్రదాయబద్ధంగా పెళ్లాడింది. ఆ తర్వాత గాఢంగా ఓ ముద్దు కూడా పెట్టేసింది.
- ఆరోన్ చెర్వెనాక్ తన ఐఫోన్ వెనక వైపు ఓ బంగారు ఉంగరాన్ని అతికించి, దాన్ని తన వేలికి తొడుక్కుని పెళ్లి అయ్యిందనిపించాడు.
- మీర్వోన్ రోచా మోరాస్ అనే సుందరాంగి ఒక అందగాడి బొమ్మని వివాహం చేసుకుంది. 'ప్రాణం లేని బొమ్మకి మనుషుల్లా మోసం చేయడం తెలియదు. అందుకే దాన్ని నా భాగస్వామిగా చేసుకుంటున్నా' అంది. ఆ బొమ్మకి తన గుండెల్లోనే కాదు.. పడకగదిలోనూ స్థానం ఇచ్చింది రోచా.
- ఒక చెట్టుని పెళ్లికూతురిలా ముస్తాబు చేసి, బ్యాండు మేళంతో వేడుక చేస్తూ మరీ పెళ్లాడాడు రిచర్డ్ టోరెస్. చెట్టు కన్నా నిస్వార్థంగా తనకేదీ కనిపించలేదని అలా చేశాడట.

## మట్టి వాసన.. మళ్లీ చూద్దామా?

ఎప్పుడెప్పుడు వీకెండ్ వస్తుందా.. ఎప్పుడెప్పుడు సెలవులు దొరుకుతాయా అని ఉద్యోగులు, కాలేజీ కుర్రోళ్లు ఎదురుచూస్తుంటారు. ఒకేలాంటివి కాకుండా విభిన్నంగా ఉండేలా కొత్త కొత్త ప్రదేశాల కోసం నెట్టింట జల్లెడ పడుతుంటారు. ఆ కోవలో తాజాగా యూత్ ఫేవరెట్ డెస్టినేషన్‌గా మారింది అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు సమీపంలోని 'దేశీయ ఎకో రిసార్ట్'. ఇది పూర్తిగా మట్టితో నిర్మించి, అలికిన గుమ్మాలతో కళకళలాడే చిన్న చిన్న నివాసాల సముదాయం. మన్యం వచ్చే పర్యాటకులకు అక్కడి సాధారణ జీవన విధానాన్ని రుచి చూపించాలనే ఆలోచనతో పూరీకి చెందిన యుగవ్రత్‌కర్ దీనికి రూపమిచ్చారు. ఈ రిసార్టులోకి అడుగుపెట్టగానే మట్టివాసనలు



మనకు పాత రోజులను గుర్తుచేస్తాయి. పిజ్జాలు, బర్గర్ల వంటి జంక్ ఫుడ్ కాకుండా సేంద్రియ కూరగాయలు, ధాన్యాలతో చేసిన ఆరోగ్యకరమైన భోజనం రారమ్మంటూ ఊరిస్తుంది. అంతేకాదు.. చుట్టుపక్కల గ్రామాల చిన్నారులకు పర్యాటకులతో వివిధ అంశాలపై శిక్షణ కూడా ఇప్పిస్తుంటారు. ఇలా విభిన్నమైన అనుభూతిని పంచుతూ హైదరాబాద్, పుణె తదితర నగరాల నుంచి యువతను ఆకర్షిస్తోంది.

– ఉదయ్, ముంచంగిపుట్టు గ్రామీణం

## 'సాఫ్ట్'గా పక్కన పెట్టేస్తున్నారు..

ఓ చేతిలో కూల్‌డ్రింక్, మరో చేతిలో పిజ్జా లేదా బర్గర్, ఆపై ఆధునిక వస్త్రధారణ.. ఇవీ జనరేషన్ జడ్, మిలీనియల్స్ ఆనవాళ్లు. కానీ జంక్‌ఫుడ్, శీతలపానీయాల వాడకాన్ని గణనీయంగా తగ్గిస్తోంది ఇప్పటి యూత్. ఇది 'మింటెల్' అనే సంస్థ చేసిన అధ్యయనంలో తేలిన వాస్తవం. ఈతరం కుర్రకారులో 34 శాతం మంది మెరుగైన జీవనశైలి కోసం సాఫ్ట్‌డ్రింక్స్‌ని పక్కన పెట్టేస్తున్నారట. దాంతో వాటి అమ్మకాలు భారీగా తగ్గిపోతున్నాయి. చేసేదేం లేక ఆఫ్ సీజన్‌లో శీతల పానీయాల సంస్థలు ఎన్నో రాయితీలు ప్రకటిస్తున్నాయి. ఈ కాలం, ఆ కాలం అని తేడా లేకుండా అన్నికాలాల్లో దుమ్ము రేపే అమ్మకాలు కేవలం వేసవిలోనే ఫర్వాలేదన్నట్టుగా ఉంటున్నాయి. 'యువతలో ఎందుకీ మార్పు?' అంటే వాళ్లకి ఆరోగ్య స్పృహ పెరగడమే కారణం. యాడెడ్ షుగర్స్ పదార్థాలు, కూల్‌డ్రింక్స్ వాడకంతో ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, ఇన్సులిన్




రెసిస్టెన్స్, గుండెజబ్బుల అవకాశం ఎక్కువ కావడంతో వాటిని పక్కన పెడుతున్నామని ఈ సర్వేలో యువత స్పష్టం చేశారు. ఆరోగ్య చిట్కాలు, మెరుగైన జీవనశైలి సూత్రాలు చెప్పే ఇన్‌ఫ్లుయెన్సర్లు సైతం కొంతమేర ప్రభావం చూపిస్తున్నారు. దీనికితోడు సాఫ్ట్‌డ్రింక్స్‌కి ప్రత్యామ్నాయాలుగా కొన్ని రెస్టారెంట్లు అల్లం ద్రావణం, టానిక్ వాటర్‌లాంటివి అందుబాటులో ఉంచుతున్నాయి. వెరసి, సాఫ్ట్‌డ్రింక్స్‌కి కుర్రజనం సాఫ్ట్‌గా దూరమవుతోంది.

## 80 మంది రక్తదానం



శిబిరంలో దాతలు, సభ్యులు

**గాంధీనగర్:** 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈవీవీ ఈశ్వర్‌కుమార్ పేర్కొన్నారు. లయన్స్ పూర్వపు జిల్లా గవర్నర్ బాదం బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా రామారావుపేట లయన్స్ క్లబ్ హాల్లో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బాదం బాలకృష్ణ 88వ సారి రక్తదానం చేశారు. లయన్స్ రెండో వైస్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాసు, క్లబ్ సెక్రటరీ కుమార్, ట్రెజరర్ నేరెళ్ల మురళి మాట్లాడుతూ బాదం బాలకృష్ణ సేవలు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో సుమారు 80 మంది రక్తదానం చేశారు. సభ్యులు జగన్నాథరావు, గాంధీజీ, ఉమామహేశ్వరరావు, నాగలక్ష్మి, మూర్తి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ దుకాణంలో అగ్నిప్రమాదం

**మసీదుసెంటర్, సాంబమూర్తినగర్:** షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఆటో ఫైనాన్స్ దుకాణంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. స్థానిక సంత చెరువు, ఎస్ ఆర్‌కే బిల్డింగ్స్‌లో ఎన్. శివనాగరాజు కొంతకాలంగా మధుసూధన్ ఆటోఫైనాన్స్ నిర్వహిస్తున్నారు.



దుకాణంలో అలముకున్న పొగ

మధ్యాహ్న సమయంలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఏసీ నుంచి మంటలు వచ్చి, దట్టంగా పొగ అలముకుంది. వారిచ్చిన సమాచారం మేరకు సాలిపేట అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలు అదుపుచేశారు. సుమారు రూ.25వేల మేర ఆస్తి నష్టం జరిగినట్లు సాలిపేట ఏడీఎఫ్‌వో వి.సుబ్బారావు తెలిపారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు.

## దసరా ప్రయాణమంటే మాటలా..!

దసరా నేపథ్యంలో మూడు రోజులుగా ఆర్టీసీ బస్టాండుతోపాటు రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల తాకిడి విపరీతంగా పెరిగింది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఇప్పటికే కాకినాడ డిపో అధికారులు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు తిప్పుతున్నారు. శని, ఆదివారాల్లో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండటంతో దానికి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని డిపో అసిస్టెంట్ కమిషనర్ ఎంయూవీ మనోహర్ తెలిపారు. కాకినాడ డిపో నుంచి సాధారణ కాలంలో రోజువారి ప్రయాణికుల సంఖ్య సుమారు 25 వేలు ఉంటుంది. దసరా రోజుల్లో దాదాపు 40 వేలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికోసం రిజర్వేషన్ కౌంటర్ వద్ద ప్రత్యేక కేంద్రాలు, ముగ్గురు సిబ్బందిని ఏర్పాటు చేశారు. * రోజువారీ తిరిగే రైళ్లతోపాటు కాకినాడ టౌన్ నుంచి సికింద్రాబాద్‌కు దక్షిణ మధ్య రైల్వే అధికారులు పండగ అయిదు రోజులపాటు ప్రత్యేక రైలును నడుపుతున్నారు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)



రైల్వేస్టేషన్‌లో పడిగాపులు కాస్తూ..




బస్సు ఎక్కేందుకు పోటీ పడుతూ..

## లాటరైట్ గనుల పరిశీలన



వంతాడ సమీపంలో లాటరైట్ నిల్వలు ఉండే ప్రదేశంలో ఆర్డీవో కె.రమణి, పక్కన తహసీల్దారు సూర్యప్రభ

**ప్రత్తిపాడు, న్యూస్‌టుడే:** మండలంలోని వంతాడ సమీప ఆరెళ్లధారలో పెద్దాపురం ఆర్డీవో కె.రమణి శుక్రవారం పర్యటించారు. తహసీల్దారు సూర్యప్రభతో కలిసి లాటరైట్ నిల్వలను చూశారు. వంతాడ, గిరిజనాపురం గ్రామాల్లో మైనింగ్ జరిగే తీరు, ఉత్పత్తి అయ్యే లాటరైట్, రవాణా తదితర అంశాలపై ఆరా తీశారు. లాటరైట్ కార్యకలాపాలపై సిబ్బందిని అడిగారు. డంపింగ్ యార్డు వద్ద దస్త్రాలను చూశారు. నిబంధనలు పాటించడం లేదని, క్వారీ రోడ్డు కోసం భూములు కబ్జా చేశారనే ఫిర్యాదులు అందుతున్నాయి. వంతాడ గనుల్లో జరిగిన అక్రమాలు, లీజుల రద్దు తదితర వ్యవహారాలన్నీ రాష్ట్రవ్యాప్తంగా గతంలో సంచలనమయ్యాయి. ప్రస్తుతం వంతాడ, గిరిజనాపురం కొండల్లో ఏడు మైనింగ్ కంపెనీలు 250 ఎకరాల్లో లాటరైట్ తవ్వుతున్నారు. ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించాక మైనింగ్ కార్యకలాపాలను తెలుసుకునేందుకు వచ్చారని తహసీల్దారు సూర్యప్రభ తెలిపారు.

## విహారంలో విషాదం.. సముద్ర తీరంలో యువకుడి గల్లంతు

**తొండంగి:** సాగర తీరంలో సేద తీరేందుకు వెళ్లిన ఆ మిత్ర బృందం తీవ్ర విషాదంలో మునిగింది. కుటుంబానికి ఆసరాగా ఉంటూ ఉద్యోగం చేయడానికి రాష్ట్రం దాటి వచ్చిన ఆ యువకుడి ఆశలను కడలి తీరం విషాదంలోకి నెట్టింది. తొమ్మిది మంది బిహార్ రాష్ట్రానికి చెందిన యువకులు తమ విధులు ముగించుకుని సముద్ర తీరానికి వెళ్లారు. స్వీయ చిత్రాలు తీసుకునే సమయంలో ఓ రాకాసి అల అందులోని ఓ యువకుడ్ని లాక్కెళ్లింది. మిగతా మిత్రులూ రక్షించే ప్రయత్నం చేసినా ఆ అలల బారి నుంచి గల్లంతైన మిత్రుడ్ని కాపాడుకోలేకపోయారు. ఈ ఘటన కాకినాడ జిల్లా తొండంగి మండలం పెరుమాళ్లపురం సముద్ర తీరంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలివీ.. వినయ్‌కుమార్ గుప్తా (21) పెరుమాళ్లపురం లిఫియస్ ఫార్మా పరిశ్రమలో ఆర్నెళ్లుగా ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. తోటి స్నేహితులతో కలిసి సముద్రంలో స్నానం చేసేందుకు వెళ్లారు. అంతా స్నానం చేస్తుండగా వినయ్‌కుమార్ గుప్తా గల్లంతయ్యాడు. స్నేహితులు లాగే ప్రయత్నం చేసినా రక్షించలేకపోయారు. సమీపంలో ఉన్న మత్స్యకారులు ఆ యువకుడ్ని కాపాడేందుకు ప్రయత్నించినా అలల ఉద్ధృతికి కనిపించలేదు. విషయం పోలీసులకు తెలపడంతో తీరంలో రెండు బోట్లతో గాలింపుచర్యలు చేపట్టారు. అయినా ఫలితం లేదు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్మోహనరావు తెలిపారు.



వినయ్‌కుమార్ గుప్తా (పాత చిత్రం)

### ధరవరలు

**అంబాజీపేట కొబ్బరి మార్కెట్**

| కొబ్బరి (క్వింటాళ్లలో) | ధర (రూ॥లలో) |
|---|---|
| కొత్తకొబ్బరి | 11,500 |
| కురిడీ (వెయ్యింటికి): | |
| పాతకాయ: గండేరా | 17,500 |
| గటగట | 15,500 |
| కొత్తకాయ: గండేరా | 16,500 |
| గటగట | 14,500 |
| నీటి కాయ (వెయ్యింటికి): | |
| పాత (ముక్కుడు) కాయ | 14,000-15,000 |
| కొత్త (పచ్చి) కాయ | 13,500-14,000 |
| కొబ్బరినూనె మార్కెట్: | |
| 15 కిలోలు | 3,750 |
| కిలో | 260 |

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

**వెన్‌కాబ్ చికెన్ ధర** కిలోకు రూ॥లో

| | |
|---|---|
| ఫారంరేటు | 125-00 |
| రిటైల్ లైవ్ | 147-00 |
| డ్రెస్డ్ | 213-00 |
| స్కిన్‌లెస్ | 243-00 |

# కాకినాడ



## నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- విశ్వం, వెట్టయాన్ ది హంటర్, దేవర పార్ట్ 1, జనక అయితే గనక, దక్షిణ, సత్యం సుందరం, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- వెట్టయాన్ ది హంటర్, దేవర పార్ట్ 1, మానాన్న సూపర్ హీరో, లక్ష్మీ- దేవర పార్ట్ 1, సత్యగౌరి- మానాన్న సూపర్‌హీరో, తిరుమల - వెట్టయాన్ ది హంటర్, సిఅండ్‌సీ 1- జనక అయితేగనక, సీఅండ్‌సీ 2- శ్వాగ్, శ్రీప్రియ - మార్టిన్, పద్మప్రియ- దేవర పార్ట్ 1, సూర్య1(వాకలపూడి) - దేవర పార్ట్ 1, సూర్య 2- విశ్వం, శ్రీశ్రీనివాసా(వేళంగి)– విశ్వం.

## ఆలయ కమిటీల్లో చోటుపై హర్షం

సాంబమూర్తినగర్, కాకినాడ నగరం: ఆలయ కమిటీల్లో ఇద్దరు బ్రాహ్మణులకు చోటు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంపై తెదేపా బ్రాహ్మణ సాధికారిత సమితి హర్షం తెలిపింది. ఆగమన శాస్త్రం ప్రకారం ఆలయాల్లో ఈవో, కమిషనర్ల పెత్తనాన్ని తగ్గిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంపై సమితి జిల్లా కన్వీనర్ హోతా రవి హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఆలయాల్లో ధూప, దీప నైవేద్యాలకు ఇచ్చే సాయాన్ని రూ.5 వేల నుంచి రూ.10 వేలు పెంచడంపై సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పీడీఎస్‌యూ 50 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ

గాంధీనగర్: పీడీఎస్‌యూ 50 వసంతాల సభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఎస్పీ కార్యాలయం సమీపంలోని ఆనంద నిలయం హాస్టల్‌లో జరిగింది. పోస్టర్‌ను ఆనంద నిలయం వార్డెన్ వి.లోవరాజు, పీడీఎస్‌యు మాజీ నేత ఎన్.శ్రీనివాసు, యూటీఎఫ్ రామచంద్రపురం టౌన్ అధ్యక్షుడు వీరేంద్ర, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు తదితరులు ఆవిష్కరించారు. సిద్ధు మాట్లాడుతూ పీడీఎస్‌యూ ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విప్లవ విద్యార్థి ఉద్యమాలను గుర్తుచేసుకునేలా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విద్య కోసం ఏర్పడిన లక్ష్యానికి అనుగుణంగా రాజీలేని పోరాటాలు చేస్తున్నామన్నారు. నాయకులు ప్రసాద్, ఈశ్వర్, కిషోర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.


సంతచెరువు వద్ద


బాలాత్రిపుర సుందరి


కన్యకా పరమేశ్వరి ఆలయంలో..


కనకదుర్గ ఆలయంలో చండీహోమంలో భక్తులు

## జయజయహే మహిషాసుర మర్దిని


అయ్యప్పస్వామి ఆలయంలో

గాంధీనగర్, బాలాజీచెరువు: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం దుర్గాష్టమి, మహార్నవమి కావడంతో నగరంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సూర్యారావు పేటలోని బాలాత్రిపుర సుందరి అమ్మవారి ఆలయం, సంతచెరువు కనకదుర్గాదేవి, దేవాలయం వీధిలోని పెద్ద శివాలయం, గాంధీనగర్‌లోని మార్కెట్ వద్ద కనకదుర్గ మందిరం, మాధవనగర్‌లోని శ్రీకనకదుర్గా ఆలయంలో, భానుగుడి సెంటర్‌లోని ఉషాబాలాత్రిపుర సుందరి సమేత భానులింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. యాళ్లవారి వీధి, సూర్యనారాయణపురం, రంగయ్యనాయుడు వీధి, రామారావు పేటలోని అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి ఆలయం, జగన్నాథపురంలోని జమ్మిచెట్టు సెంటర్ వద్ద కనకదుర్గ ఆలయాల్లో విశేష పూజలు, కుంకుమార్చనలు, లలితా సహస్రపారాయణలు చేశారు.

## సీఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళం



సాంబమూర్తినగర్, కాకినాడ నగరం: విజయవాడ వరదల్లో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు కాకినాడ మర్చంట్ అసోసియేషన్ అండగా నిలిచింది. ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.లక్ష విరాళం ఇచ్చింది. సంబంధిత చెక్‌ను నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకు మర్చంట్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు గ్రంధి బాబ్జి, కార్యదర్శి భూస్వామి, గుర్రం సత్యనారాయణ, చందక్ పవన్‌కుమార్, కోటిబాబు పాల్గొన్నారు.

## నృత్య కళారావాలు



గాంధీనగర్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సూర్యారావు పేటలోని బాలాత్రిపుర సుందరి ఆలయంలో జరుగుతున్న నాట్య ప్రదర్శనలు భక్తులను అలరింపజేస్తున్నాయి. శ్రీబాలాత్రిపుర సుందరి కూచిపూడి నాట్య అకాడమీ వారిచే నాట్య గురువు బేతా సత్యనారాయణ శిష్యబృందం గణేశస్తుతితో ప్రారంభించి బ్రహ్మాంజలి, దుర్గాస్తుతి, అన్నమాచార్య, త్యాగరాజు కీర్తనలకు చేసిన నాట్య ప్రదర్శనలు అబ్బురపరిచాయి. జానపదాలు ఆకట్టుకున్నాయి. ఆలయ ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, గ్రంధి బాబ్జి, నేమాని సత్యనారాయణ, అద్దేపల్లి గంగరాజు, బచ్చు శేఖర్ తదితరులు నాట్యాచార్యుడు సత్యనారాయణను అభినందించారు. ఆలయంలో క్రమం తప్పకుండా 38 ఏళ్లుగా నాట్య ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆయనను సత్కరించారు. చిన్నారులకు జ్ఞాపికలు అందజేశారు.


చిన్నారుల నాట్య ప్రదర్శన


సీతారాముల కల్యాణ నృత్య రూపకం

## పండగా.. మజాకా..



దసరా నేపథ్యంలో కొత్తవస్తువుల కొనుగోలుకు పరిసర ప్రాంతాల ప్రజలు జిల్లాకేంద్రమైన కాకినాడకు పెద్దఎత్తున తరలివచ్చారు. కాకినాడ ప్రధాన రహదారి శుక్రవారం రాత్రి వాహనాలు, నగరవాసులతో కిక్కిరిసిపోయింది. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. –న్యూస్‌టుడే, మసీదు సెంటర్

## ఆకట్టుకున్న బొమ్మల కొలువు



బాలాజీచెరువు: నగరంలోని సూర్యనారాయణపురం, చిక్కంవారి వీధిలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకుంటోంది. బృందావనం, కైలాస పర్వతం, తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయ నమూనా, వివిధ దేవతా మూర్తుల ప్రతిమలతో బొమ్మకొలువు ఏర్పాటు చేశారు.

## సురేష్‌నగర్‌లో సమస్యల సవాళ్లు

సాంబమూర్తినగర్, మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ నగర పరిధి మూడో డివిజన్‌లోని సురేష్‌నగర్‌లో అనేక సమస్యలు తాండవిస్తున్నాయి. ఈ ప్రాంతంలో సుమారు మూడువేలకుపైగా జనాభా నివసిస్తోంది. ఈ ప్రాంతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. ప్రధాన మురుగు కాలువల్లో పూడికతీత తీయట్లేదు. వర్షం పడితే రహదారిపైకి మురుగునీరు వచ్చేస్తోంది. పారిశుద్ధ్య సిబ్బంది వచ్చినా పైపైన చేసి వెళ్తున్నారే తప్ప, పూర్తిస్థాయిలో మురుగు తొలగించట్లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల సమయంలో సురేష్‌నగర్ బైపాస్ రహదారితోపాటు కాలనీ వీధుల్లోనూ మురుగు నిలిచిపోతోంది.


సురేష్‌నగర్‌లో ఇళ్ల మధ్య ఖాళీ స్థలంలో మురుగు

### ఖాళీ స్థలాలతో అవస్థలు..

ఈ ప్రాంతంలో మరో ప్రధాన సమస్య ఖాళీ స్థలాలు. ఇక్కడ 100కు పైగా ఖాళీ స్థలాలు ఉన్నాయి. నివాస ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోతోంది. రోజులు, నెలల తరబడి నీరు నిలిచి నాచు పడుతోంది. పిచ్చిమొక్కలు, తూటికాడలు పెరిగి సర్పాలకు, విష కీటకాలకు నిలయంగా మారాయి. దోమల బెడద ఎక్కువగా ఉంది. రోగాల వ్యాప్తిపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


ప్రధాన కాలువ దుస్థితి

## భద్రతా ప్రమాణాలు పాటించాలి

మసీదు సెంటర్: పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని సీఐటీయూ కాకినాడ నగర కమిటీ కోరింది. మహాలక్ష్మినగర్‌కు చెందిన పాలెపు మహేష్‌వర్మ(22) తను పనిచేస్తున్న ద్విచక్రవాహనాల దుకాణంలో విద్యుదాఘాతంతో మృతిచెందిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మృతుని కుటుంబసభ్యులు, యాజమాన్య వర్గాలు చర్చలు జరిపాయి. రూ.8.25 లక్షలు నష్టపరిహారం ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది. సీఐటీయూ నగర కన్వీనర్ మలక వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, బీమా అందేలా యాజమాన్యాలు బాధ్యత వహించాలన్నారు.

## లారీ ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

మసీదుసెంటర్: నడుచుకుని వెళ్తుండగా వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ ముగ్గపేటకి చెందిన కొప్పుల గణేష్, భాస్కరరావు, వీరబాబు గురువారం ఉదయం అల్పాహారం తిని, ఇంటికెళ్తున్నారు. ఓ లారీ వెనుక నుంచి వీరిని ఢీకొంది. ఈ ఘటనలో గణేష్ కుడికాలిపై నుంచి లారీ వెళ్లడంతో నుజ్జునుజ్జయ్యింది. భాస్కరరావుకు కూడా గాయాలయ్యాయి. జీజీహెచ్‌కు తరలించారు. గణేష్ ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు.

## ఆత్మహత్యాయత్నం

మసీదు సెంటర్: కాకినాడలోని రాగంపేటకి చెందిన ఓ యువకుడు ఓ యువతిని ప్రేమించాడు. ఆమెకు వేరొకరితో పెళ్లి అవుతుందనే బాధతో మనస్తాపం చెందాడు. స్థానిక సూర్యనారాయణపురంలో చీమలమందు తాగాడు. అస్వస్థతకు గురవ్వడంతో శుక్రవారం చికిత్స నిమిత్తం జీజీహెచ్‌లో చేర్చారు.

# తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట



తండ్రితో పెదపాటి కెవిన్

## స్కేటింగ్‌లో బంగారు పతకం

**తుని:** పట్టణానికి చెందిన పెదపాటి కెవిన్ జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం దక్కించుకున్నారు. కాకినాడలో గురువారం జరిగిన పోటీల్లో ప్రతిభచూపడంతో నవంబరులో విశాఖలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 9వ తరగతి చదువుతున్న కెవిన్‌ను పలువురు అభినందించారు.

## నేడు రావణ సంహారం

**అన్నవరం:** నేడు విజయదశమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం 11 గంటలకు మహా పూర్ణాహుతి నిర్వహిస్తారు. రాత్రికి కొండ దిగువన గజ వాహనంపై స్వామి, అమ్మవార్లను ఊరేగిస్తారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో శమీ పూజ ఉంటుంది. కళాశాల ప్రాంగణంలో రాత్రి 8 గంటలకు రావణ సంహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## సముద్ర తీరంలో సందడి

**తొండంగి:** దసరా సెలవులు మరో రెండు రోజుల్లో ముగుస్తున్నాయి. పలు గ్రామాల నుంచి సందర్శకులు దానవాయిపేట సముద్రతీరానికి వచ్చి సందడి చేశారు. శుక్రవారం సాయంత్రం దానవాయిపేట తీరంలో ఆకాశం, సముద్రం కలిసినట్లు, మరో పక్క మబ్బులు, సముద్రంలోని నీరు ముదురు నీలం రంగులో కనిపించాయి.



నీలి రంగులో దానవాయిపేట సముద్ర తీరం

## జయహో దుర్గమ్మ

**న్యూస్‌టుడే బృందం:** జగ న్నాథ జ్యోతుల ... ఊరూరా దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దుర్గమ్మకు పూజలు, బోనాలు సమర్పణ, అన్నదానాలతో ప్రతి పట్టణం, పల్లె తరించింది. మహిషాసురమర్దినిగా అమ్మవారు ఆలయాల్లో పూజలందుకున్నారు. మహాలక్ష్మి విశేష పూజలు, కుంకుమార్చన, ఎక్కడికక్కడ సామూహికంగా నిర్వహించారు. పలుచోట్ల అన్నదానాలు పెద్దఎత్తున నిర్వహించారు. తోపెనం ఆశ్రమంలో శుక్రవారం ఆశ్రమ వేడుకలతో మహాచండీహోమం చేశారు. జగపతినగరం ఆలయంలో శుక్రవారం పంచామృత అభిషేకం నిర్వహించారు. ఆలయ చైర్మన్ నాగేంద్ర చౌదరి తెలిపారు. ఏవీనగరం శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. యనమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేలాది మంది అన్నదానం నిర్వహించారు.



లోవ దేవస్థానంలో..



అన్నవరం: వనదుర్గ అమ్మవారు



రౌతులపూడిలో శాకంబరిగా..



జగపతినగరం అభయదుర్గాదేవి



సీతంపేటలో



తుని బెల్లపువీధి వాసవీమాత



మెట్టుచింత గిరిజన తండాలో వనదుర్గకు బోనాలు



లక్ష కుంకుమార్చనలో ఎమ్మెల్యే దివ్య



భద్రవరంలో ఎమ్మెల్యే సత్యప్రభ

## అవీ ఇవీ అన్నీ

### వధువుకు పెళ్లికానుక అందజేత

**జగ్గంపేట గ్రామీణం:** మామిడాడకు చెందిన మడికి ఎలిసమ్మ కుమార్తె చిన్నాలు వివాహ ఖర్చులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా రూ.20వేలు ఆర్థికసాయం చెక్కును ఆ ఫౌండేషన్ ఛైర్మన్ మణి శుక్రవారం అందజేశారు.

### 14న ప్రత్యేక ప్రార్థనలు

**తుని:** గ్యారవీ షరీఫ్ పర్వదినం సందర్భంగా సోమవారం రాత్రి 9 గంటల నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని పట్టణంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న పెద్ద మసీదు కమిటీ సభ్యులు తెలిపారు.

### ఘనంగా అన్నసమారాధన

**తుని పట్టణం:** దేవీ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని పట్టణంలోని రామకృష్ణాకాలనీ, ఉప్పరిగూడెం ప్రాంతాల్లో అన్న సమారాధన కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి.

### స్వర్ణకార సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

**తుని పట్టణం:** తుని, పాయకరావుపేట శ్రీవిశ్వకర్మ స్వర్ణకార సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. సంఘ అధ్యక్షుడిగా అలుగోలు శివ, కార్యదర్శిగా ఉప్పరాపల్లి బుజ్జిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో మిగిలిన కార్యవర్గ సభ్యులను ఎన్నుకుంటామన్నారు.

### పంచాయతీ నిధుల గోల్‌మాల్‌పై విచారించాలి

**గండేపల్లి:** పంచాయతీ నిధులు దుర్వినియోగంపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎంపీ తంగెళ్ల ఉదయశ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్తాం అని ఉప్పలపాడు జనసేన నాయకులు వేడిబోయిన శ్రీను, సత్తి సోమరాజులు అన్నారు. ఉప్పలపాడు గ్రామ పంచాయతీ నిధులు కాజేశారని జనసేన నాయకులు, గ్రామస్థులు శుక్రవారం పత్రికా సమావేశంలో ఆరోపించారు. వారు మాట్లాడుతూ.. గత 18 నెలల కాలంలో సుమారు రూ.12 లక్షల వరకు నిధులు దుర్వినియోగమయ్యాయని ఆరోపించారు. వార్డు సభ్యులు రాజు, తలాటం సూరిబాబు, అంకం ఓంకృష్ణ, గ్రామస్థులు ఉన్నారు.

### మాలధారులకు అన్నదానానికి ఏర్పాట్లు

**తుని:** పట్టణంలోని కత్రాళ్ల కొండపై ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో మాలధారులకు ప్రత్యేకంగా అన్నదానం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీ శివదుర్గ, అయ్యప్ప సేవా సంఘం సభ్యులు తెలిపారు. ఈనెల 18 నుంచి డిసెంబరు 22 వరకూ అన్నదానం కోసం వ్యాపారవేత్త దాడిశెట్టి శ్రీనివాస్ బియ్యం అందించారన్నారు.

### విదేశాల నుంచి 20 కిపైగా మద్యం టెండర్లు: సీఐ

**తుని గ్రామీణం:** తుని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న 22 మద్యం షాపులకు విదేశాల నుంచి సుమారు 20 పైగా టెండర్లు వేసినట్లు తుని ఎక్సైజ్ స్టేషన్ సీఐ పట్టాభి చౌదరి తెలిపారు. తుని స్టేషన్ పరిధిలో ఉన్న 22 షాపులకు గాను శుక్రవారం సాయంత్రం 7 గంటలకు గడువు ముగిసే సమయానికి సుమారు 370 మంది అభ్యర్థులు టెండర్లు వేసినట్లు ఆయన తెలిపారు. రౌతులపూడి మండలం పరిధిలో ఉన్న రెండు షాపులకు అత్యధికంగా 29 చొప్పున టెండర్లు వేయగా అత్యల్పంగా తుని రూరల్ పరిధిలో ఉన్న షాపులకు 11 నుంచి 12 టెండర్లు దాఖలైనట్లు ఆయన తెలిపారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

**తొండంగి, కిర్లంపూడి, న్యూస్‌టుడే:** ఏవీనగరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. తెదేపా ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ● చిల్లంగి శ్రీనివాసనగర్‌లోని భూదేవి, శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామివారికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. శనివారం శమీపూజతో ఆలయంలో బహ్మోత్సవాల క్రతువు ముగుస్తుంది.



వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద హారతి తీసుకుంటున్న ఎమ్మెల్సీ యనమల

## రెండోరోజూ వీరభద్ర కార్మికుల ఆందోళన

**ప్రత్తిపాడు, న్యూస్‌టుడే:** మండలంలోని లంపకలోవ సమీపంలోని రొయ్యల పరిశ్రమ వీరభద్ర ఎక్స్‌పోర్ట్స్‌లో కార్మికుల ఆందోళన శుక్రవారం కొనసాగింది. వేతనాలు పెంచమని ఆందోళన చేస్తుంటే యాజమాన్యం పోలీసులను ప్రయోగిస్తోందని కార్మికులు ఆరోపించారు. శిబిరం వేసుకొని నిరసన తెలిపే హక్కును అడ్డుకున్నారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ అన్నారు. సీఐటీయూ నాయకులతో కలిసి కార్మికులకు శుక్రవారం సంఘీభావం తెలిపారు. యాజమాన్యం కార్మిక చట్టాలు అమలు చేయడం లేదన్నారు. రొయ్యల పరిశ్రమలో కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. సీఐటియూ నాయకులు రొంగల ఈశ్వరరావు, నిట్టల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పసిడి వస్తువులు చోరీ.. కేసు నమోదు

**గండేపల్లి, న్యూస్‌టుడే:** బ్యాగులో ఉంచిన బంగారు వస్తువులు కనిపించడం లేదని మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివనాగబాబు తెలిపారు. వివరాలివీ.. విశాఖకు చెందిన మొల్లేటి సుగుణ ఈనెల 7న తన ఇద్దరు పిల్లలతో ఏలేశ్వరం తన అక్క ఇంటికి వచ్చారు. అక్కడనుంచి అదేరోజు సాయంత్రం యర్రవరం సెంటర్లో ఆటో ఎక్కి గండేపల్లి మండలం మురారిలో పుట్టింటికి చేరుకున్నారు. తనతోపాటు తీసుకొచ్చిన లగేజీలో ఉన్న బంగారు పాపిడిబొట్టు, హారం, నెక్లెస్ ఉంచిన బాక్సు కనిపించలేదని అప్పటినుంచి వెతికినా దొరక్కపోవడంతో స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మహిళలను ఢీ కొట్టిన ద్విచక్రవాహనం

**కిర్లంపూడి:** బూరుగుపూడి గ్రామం ప్రధాన కూడలిలో ఎన్‌హెచ్‌పై నడచి వెళ్తున్న మహిళలను వెనక నుంచి మోటారు సైకిల్‌పై వచ్చి ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో ఈప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని స్థానికులు స్పందించి హైవే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తి రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలైయ్యాయి. మోటారు సైకిల్‌పై ఉన్న వ్యక్తి పల్లి దుర్గాప్రసాద్, జగ్గంపేట దళితపేటకు చెందిన వ్యక్తిగా స్థానికులు గుర్తించారు. మహిళ వివరాలు తెలియాల్సిఉంది. పోలీసులకు ఏ సమాచారంలేదు. కేసు నమోదు కాలేదు.



బూరుగుపూడి కూడలి: ప్రమాదస్థలిలో బైక్

## ఎన్‌హెచ్‌పై పోలీసుల గస్తీ ముమ్మరం

**తుని, కిర్లంపూడి :** ఎన్‌హెచ్‌పై ప్రమాదాల నివారణకు గస్తీ ముమ్మరం చేయాలని పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు సూచించారు. తుని పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడారు. * కిర్లంపూడి మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో శుక్రవారం రాత్రి పోలీసులు ముమ్మర గస్తీ నిర్వహించారు. ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ తమ సిబ్బందితో రాత్రి పదిన్నర గంటల సమయంలో నాలుగురోడ్ల ప్రధాన కూడలి ఏనుగువీధి సెంటరులో సిబ్బందితో గస్తీ నిర్వహించారు. పండుగ సెలవుల్లో ఇంటికి తాళంవేసి గ్రామాంతరాలు వెళ్ళేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కనీసం 112 నెంబరు ఫోన్‌చేసి సమాచారం ఇచ్చినా ఆ ఇళ్ల వద్ద పోలీసు గస్తీని ఏర్పాటుచేస్తామని ఎస్సై సతీష్ తెలిపారు.



కిర్లంపూడి ప్రధాన కూడలిలో గస్తీ

## జాతీయ రహదారిపై ప్రమాదం .. అయిదుగురికి గాయాలు

**గండేపల్లి:** ఎన్‌హెచ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలవ్వగా, మరో ముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి. హైవే పోలీసులు తెలిపిన వివరాలిలా.. శుక్రవారం మధ్యాహ్నం బీమవరానికి చెందిన కుటుంబ సభ్యులు నలుగురు మహిళలు, ఒక వ్యక్తి(డ్రైవింగ్) అన్నవరం స్వామి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ గండేపల్లి మండలం మురారి గ్రామం వచ్చేసరికి, అదే సమయంలో అన్నవరం నుంచి మండపేట వెళ్తున్న కారు ఆటోను బలంగా ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా ధ్వంసమైంది. ఆటో చోదకుడు, ఒక మహిళ తలకు బలమైన గాయాలయ్యాయి. మిగిలిన ముగ్గురు మహిళలకు స్వల్పగాయాలయ్యాయి. వీరిని అంబులెన్స్‌లో రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారులో నలుగురు సురక్షితంగా ఉన్నారు. వీరిది హైదరాబాద్ అని అన్నవరం స్వామివారి దర్శనానికి వెళ్లి మండపేట బంధువుల ఇంటికి వెళ్తున్నట్లు సమాచారం.



ఎన్‌హెచ్‌పై ప్రమాదంలో ధ్వంసమైన ఆటో

## భవానీ భక్తుడికి..

**నల్లజర్ల:** కాలినడకన విజయవాడ వెళుతున్న భవానీ మాలధారుడిని వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన అనంతపల్లి శివారులోని వీరవల్లి టోల్ ప్లాజా సమీపంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం కాకినాడ జిల్లా గండేపల్లి మండలం రామయ్యపాలేనికి చెందిన నలుగురు మాలధారులు బుధవారం ఉదయం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి కాలినడకన బయలుదేరారు. గురువారం రాత్రి అనంతపల్లి శివారులో వెనుక నుంచి ద్విచక్రవాహనదారుడు అతివేగంగా వచ్చి కొండా స్వామి, మాటూరి శ్రీనివాస్ అనే మాలదారులను ఢీకొట్టాడు. ఈ ఘటనలో కొండా స్వామి స్వల్ప గాయంతో బయటపడ్డారు. శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలు కావడంతో తొలుత గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి, అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరానికి తరలించారు. ఈ ప్రమాదానికి కారకుడైన తెలికిచెర్లకు చెందిన మిద్దే సుకుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

## సమన్లు / బహిరంగ ప్రకటన

(శ్రీమతి ప్రతీక్ష అగర్వాల్) మొదటి అదనపు జిల్లా జడ్జి సివిల్ కోర్టు క్లాస్-1, కోర్బా జిల్లా (సి.జి)
ప్రొసెస్ నెం: 820/2024 కేసు నెం: 01/2020
విచారణ తేదీ: 22-10-2024

శ్రీమతి కనకదుర్గ నాయుడు
... దరఖాస్తుదారు/వాది

V/s స్వర్గీయ బలిజ శ్రీనివాస్,
S/o బలిజ బాబూరావు
W/o ధనలక్ష్మి, ఇ.నెం- కొత్త చిరునామా : కందరాడ గ్రామం, తుని తాలూకా, డివిజన్ : కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ (533401)
... పై దరఖాస్తుదారు/వాది

శ్రీమతి కనకదుర్గ నాయుడు వారు దరఖాస్తుదారు కాని (నాన్-అప్లికెంట్) స్వర్గీయ బలిజ శ్రీనివాస్ తండ్రి బలిజ బాబూరావు (ముందు కేసులో నేరస్తులు) ఇపుడు తన చట్టవారసులైన శ్రీమతి ధనలక్ష్మి బలిజపై ఒక కేసు దాఖలు చేశారు, వారిపై ఒక దరఖాస్తు సమర్పించారు. డిక్రీ మొత్తం అగు రూ. 6,43,902/-ను వసూలు చేయు నిమిత్తం 1వ సివిల్ జడ్జి న్యాయస్థానం, క్లాస్-1, కోర్బా (సి.జి.) సమక్షాన దాఖలు చేశారు. ఇందుకొరకు విచారణ తేది: 22-10-2024గా నిర్ణయించబడింది.

అందువల్ల శ్రీమతి ధనలక్ష్మి బలిజ భర్త స్వర్గీయ బలిజ శ్రీనివాస్, ప్రతివాది, వార్లకు ఈ విషయంపై ఏ విధమైన అభ్యంతరాలున్నచో ఆమె కోర్టులో తేది 22-10-2024 ఉ. 11.00 గం.లకు హాజరు కావలెను మరియు ఒకవేళ ఉన్నచో తన జవాబు అంశాల పట్టిక దాఖలు చేయవచ్చును. లేనిచో ఎక్స్-పార్టీగా మీపై తీర్మానించబడును.

గమనిక: విచారణ తేదీ ఒకవేళ సెలవు దినంగా ప్రకటించినచో సదరు విచారణ ఆ మరుసటి రోజు జరుపబడును.

ఈరోజు అనగా 09-09-2024న కోర్టు ముద్ర & నా సంతకంతో జారీ అయింది.

(seal) సం/- అస్పష్టంగా (illegibly)
**శ్రీమతి ప్రతీక్ష అగర్వాల్**
మొదటి ADS, సివిల్ జడ్జి వారి కోర్టు న్యాయస్థానం, ఫస్ట్ క్లాస్-1 కోర్బా జిల్లా (సి.జి.)

## పబ్లిక్ నోటీసు

మా క్లయింటు కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, కాట్రావులపల్లి గ్రామం, డో.నెం.6-14 కాపురస్తురాలు **ముద్దుకూరి నారాయణ మూర్తి గారి భార్య ముద్దుకూరి రాములక్ష్మి గారు** మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి అచ్చుచున్న పబ్లిక్ నోటీసు.

మా క్లయింటు కాకినాడ కాపురస్తులు దంతులూరి వెంకట రమణయమ్మ వగైరాల వద్ద నుండి జగ్గంపేట పంచాయితీ పరిధిలో గల సీతానగరం గ్రామం తాలూకు స.నెం.38 నందు ఎ 3.25 సెంట్ల భూమిని ది.29-05-1965 తేదీన జగ్గంపేట సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీస్ నందు ద.నెం.1275/1965 గా రిజిస్టర్ కాబడిన క్రయదస్తావేజు రీత్యాయున్నూ, రాజమండ్రి కాపురస్తులు అప్పిరెడ్డి రమణమూర్తి గారి వద్ద నుండి అదే సర్వే నెంబరు సందలి ఎ 3.00 సెంట్ల భూమిని ది. 08-06-1966 తేదీన జగ్గంపేట సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీస్ నందు ద.నెం.958/1966 గా రిజిస్టర్ కాబడిన క్రయదస్తావేజు రీత్యాయున్నూ క్రయం పొంది యున్నారు. దరిమిలా సదరు మొత్తం నుండి ఎ 3.00 సెంట్ల భూమిని మా క్లయింట్ తన ద్వితీయ కుమార్తె అయిన శివ కుమారికి దఖలు పరుస్తూ ది.18-03-1972 తేదీన జగ్గంపేట సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీస్ నందు ద.నెం. 486/1972 గా రిజిస్టర్ కాబడిన దానపట్టా దస్తావేజు రీత్యా దఖలు పరచి దరిమిలా సదరు దానపట్టా దస్తావేజును ది.17-11-2011 తేదీన ద.నెం.3613/2011 గా రిజిస్టర్ కాబడిన రద్దు దస్తావేజు రీత్యా రద్దు పరచుకొని యున్నారు.

పై విధముగా సదరు మొత్తం ఆస్తి ఎ 6.25 సెంట్లు మా క్లయింటు సంపూర్ణ, స్వాధీన, హక్కు భుక్తములలో ఉండి ఉన్నది. కాగా పైన తెలిపిన మా క్లయింట్ పేరిట గల క్రయదస్తావేజులు, మా క్లయింట్ తన కుమార్తె పేరిట వ్రాయించిన దానపట్టా దస్తావేజు ఒరిజినల్స్ పోయినవి. తిరిగి దొరకలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజులు ఎవరికి దొరికినను మా క్లయింటుకు అందజేయవలెను. సదరు ఒరిజినల్ దస్తావేజులను ఉపయోగించి మా క్లయింట్ అనుమతి లేకుండా జరుపు ఎట్టి వ్యవహారములు సదరు ఆస్తి పట్ల చెల్లనేరవు. అట్లు చేయు వారు మా క్లయింట్ తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురు.

PEPAKAYALA RAMAKRISHNA
MALLIPUDI SATYANARAYANA, MAGAPU CHAITANYA KUMAR,
Advocates, Meher Bhavan, Ramaraopet,
Kakinada - 533004.Ph: 94401 78750.
Kakinada.
Dt. 11-10-2024

## ప్రకటన

మా క్లయింట్లు అయినటువంటి కాకినాడ జిల్లా, తుని మండలం, తుని పట్టణ కాపురస్తులు 1. నేరెళ్ళ శ్రీరాములు గారి కుమారుడు అప్పారావు, వీరి భార్య 2. మల్లేశ్వరి గార్లు తరపున తెలియజేయు ప్రకటన అంశములు ఏమనగా,

ఈ ప్రకటన షెడ్యూల్ దాఖలా ఆస్తిపై 1. జంపన ఉమామహేశ్వరి, 2. రుద్రరాజు ఉషారాణి, 3. దాట్ల వెంకట విజయలక్ష్మి, 4. మంతిన విజయవర్మ, 5. మంతిన మల్లికార్జునరాజు, 6. మంతిన రామకృష్ణంరాజు గార్లపై వారి తల్లిగారైన మంతిన సీతాదేవి గారు వారి జీవితకాలంలో మా క్లయింట్లు పేరున వ్రాయించి ఇచ్చిన తనఖా బాకీల మీంజువలె సదరు మంతిన సీతాదేవి గారి మరణానంతరం మా క్లయింట్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, తుని వారి కోర్టులో ఓ.ఎస్.నెం. 69/2019రు, ఓ.ఎస్.నెం. 71/2019ర్లుగా దావాలు దాఖలుపర్చి రూ. 13,03,200/-లు మరియు రూ. 8,68,000/-లు దర్మిలా అయ్యే వడ్డీ ఖర్చులతో సహా సదరు రెండు దావాలు ది. 06-05-2024వ సం॥రం తేదీన డిక్రీలు పొందియున్నారు. మా క్లయింట్లు ప్రకటన షెడ్యూల్ దాఖలా ఆస్తిపై డిక్రీ బాకీలు వసూలు చేసుకునే హక్కు కలిగియున్నారు.

అయితే జంపన ఉమామహేశ్వరి వగైరాలు సదరు డిక్రీ బాకీలను మభ్యపరచి ఈ ప్రకటన షెడ్యూల్ దాఖలా ఆస్తిని ఇతరులకు అమ్మివేయుటకు ప్రయత్నములు చేయుచున్నట్లుగా మాకు తెలియవచ్చినది. సదరు ఆస్తిని ఎవరైనా కొనుగోలు చేయుటకు ప్రయత్నించిన యెడల మా డిక్రీల బాకీ దర్మిలా వడ్డీ ఖర్చులకు లోబడి కొనుగోలు చేయవలసినదిగా ఈ ప్రకటన రూపేణా యావన్మంది ప్రజానీకానికి తెలియపర్చడమైనది. అందులకు విరుద్ధముగా ఎవరైనా సదరు ఆస్తిని కొనుగోలు చేసిన యెడల సదరు ఆస్తి నుండి మా క్లయింట్లు డిక్రీ బాకీలను వసూలు చేసుకొనుటకు చట్ట ప్రకారము హక్కులు కలిగియున్నారు అని తెలియజేయడమైనది.

### షెడ్యూల్

తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, తుని స.రి., తుని మండలం, తుని మున్సిపల్ ఏరియా, వీరవరం, మార్కండేయ రాజుపేట, మూడవ బ్లాకు, పద్మనాభరాజు గారి వీధి, ఉత్తరం వైపున, సర్వే నెం. 269, అసెస్మెంట్ నెం. 2355రు, డోర్ నెం. 3-1-49రు, నివేశన స్థలము మరియు అందలి ఆర్.సి.సి. స్లాబ్ హౌస్ విస్తీర్ణం చ॥గ॥387లు లేక చ॥మీ॥ 323.68ర్లు కొలతలు మరియు హద్దులు. **తూర్పు:** అ. 64.06లు, మీ. 19.65ర్లు నాగం ప్రసాద్ మరియు ఇతరుల తాలూకు ఇల్లు మరియు స్థలం; **దక్షిణం:** అ. 54.00 లు, మీ. 16.45ర్లు రోడ్డు; **పడమర:** అ. 64.06 లు, మీ. 19.65ర్లు చిడం విశ్వనాథం గారి ఇల్లు మరియు స్థలము; **ఉత్తరం:** అ. 54.00 లు, మీ. 16.45ర్లు మంతిన సీతాదేవి గారి మిగతా స్థలం.

సదరు హద్దుల మధ్యస్థమైన చ॥గ॥387లు లేక చ॥మీ॥ 323.68ర్లు ఖాళీ నివేశన స్థలము అందలి మామూలు మార్గములు, నీటి వసరులు మాకు గల సమస్త ఈజిమెంట్ హక్కులతో సహా.

తుని, **Achalla Narasimha Murthy, B.A., L.L.B.**
తేది: 11-10-2024. **Advocate, Tuni, Cell: 99480 84996**

కాకినాడ గ్రామీణం
• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

## ముఖ్యమంత్రిని కలిసిన వర్మ

పిఠాపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో ఆయనను కలిసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం నియోజకవర్గంలో పరిస్థితులను వివరించారు.


చంద్రబాబును సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

## బాలికల భవిష్యత్తుకు సుకన్య సమృద్ధి యోజన

పిఠాపురం: బాలికల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం ఉపయోగపడుతుందని ఐపీపీబీ మేనేజర్ కె.రాజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం పిఠాపురం ప్రధాన పోస్టాఫీసు ఆధ్వర్యంలో తపాలా వారోత్సవాలు ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో ర్యాలీ చేసి, పోస్టాఫీసు ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఉద్యోగులు సూర్యప్రకాష్, ఎస్ఎల్ రెడ్డి పాల్గొన్నారు.


ర్యాలీ చేస్తున్న తపాలా ఉద్యోగులు

## మేమున్నాం.. మీకు తోడుగా

### పేరుకుపోయిన చెత్తతో ఇక్కట్లు

**సమస్య:** గొల్లప్రోలు రైల్వేస్టేషన్‌కు వెళ్లేమార్గంలో రాజు చెరువు గట్టుపై చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - బి.రాజు, స్థానికుడు

**సమాధానం:** చెత్త తొలగించే పనులు చేపడతాం. - రఘుప్రసాద్, ఇన్‌ఛార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, గొల్లప్రోలు

- న్యూస్‌టుడే, గొల్లప్రోలు

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:

| | |
|---|---|
| కాకినాడ గ్రామీణం: | 80085 74325 |
| పెద్దాపురం: | 80085 74198 |
| పిఠాపురం: | 80085 65544 |


చిత్రాడ ఈబీసీ కాలనీలో మట్టి రోడ్డు


జల్లూరు డ్రైనేజీ దుస్థితి

# పంచాయతీల్లో అభివృద్ధికి శ్రీకారం

● 14 నుంచి 20 వరకు పల్లె పండగలో భాగంగా శంకుస్థాపనలు

పిఠాపురం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడనున్నాయి. అయిదేళ్లపాటు అభివృద్ధికి నోచుకోని పల్లెల్లో పండగ వాతావరణం కనిపించనుంది. ప్రతి గ్రామంలోనూ 'పల్లె పండగ' కార్యక్రమం 7రోజులపాటు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో రోడ్లు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

### 52 పంచాయతీలకు రూ.11 కోట్లు

పిఠాపురం నియోజకవర్గంలో 14, 15 ఆర్థిక సంఘం నిధులతోపాటు, సాధారణ నిధులు సైతం విద్యుత్తు బిల్లులు, ఇతర అవసరాలకు మాత్రమే వెచ్చించేవారు. దీంతో పంచాయతీల్లో ఎక్కడా రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరగలేదు. ఈ నేపథ్యంలో పంచాయతీలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెల 14 నుంచి 20 వరకూ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. పిఠాపురం నియోజకవర్గంలోని 52 పంచాయతీలకు రూ.11కోట్లు కేటాయించారు. ఇందులో భాగంగా పిఠాపురం మండలంలోని 24 పంచాయతీల్లో 84 పనులకు రూ.4.90కోట్లు, గొల్లప్రోలులో 10 పంచాయతీలకు 37పనులకుగాను రూ.2.76కోట్లు, కొత్తపల్లిలో 18పంచాయతీలకు రూ.3.34కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులు నామినేషన్ పద్ధతిపై ఆయా గ్రామాల్లో వ్యక్తులకు కేటాయించారు. మండల పరిషత్, పంచాయతీరాజ్, ఉపాధి హామీ అధికారులు ఈ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

### పారదర్శకంగా పనులు నిర్వహిస్తాం..

నియోజకవర్గం వ్యాప్తంగా శంకుస్థాపనలు అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఒక్కో మండలంలో మూడు రోజులపాటు ఈ పనులకు శంకుస్థాపన జరుగుతుంది. జియో ట్యాగింగ్ కూడా పూర్తయ్యింది. రెండో దశలో మిగిలిన రోడ్లు, కాలువల అభివృద్ధికి నిధుల కేటాయింపు జరగనుంది. పారదర్శకంగా, నాణ్యతగా పనులు నిర్వహిస్తాం. - **బి.చిన్నారావు, ఎంపీడీవో, పిఠాపురం**

## ఎట్టకేలకు విద్యార్థులకు రక్షితనీరు


పైపులైను ఏర్పాటుపనులను పరిశీలిస్తున్న ఈఈ గంగరాజు, తదితరులు

గొల్లప్రోలు: గొల్లప్రోలులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు రక్షితనీరు అందించేందుకు పైపులైను ఏర్పాటుపనులను ఎట్టకేలకు అధికారులు చేపట్టారు. జిల్లా కలెక్టరు ఆదేశాలపై ప్రజారోగ్యశాఖ ఈఈ గంగరాజు పర్యవేక్షణలో శుక్రవారం పనులు ప్రారంభించారు. పాఠశాలలో నాలుగేళ్లక్రితం సుమారు రూ.5 లక్షలతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసినా నీటి సరఫరా చేపట్టకపోవడంతో పరిశుద్ధ జలం విద్యార్థులకు అందడంలేదు. ఇటీవల ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పీఎస్ మధుసూదన్ దృష్టికి ఈ విషయం చేరడంతో నివేదికను పవన్‌కల్యాణ్‌కు అందించారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరుకు పవన్‌కల్యాణ్ ఆదేశించారు. దీంతో ప్రజారోగ్యశాఖ ఈఈ గంగరాజు పాఠశాలను పరిశీలించి బావి నుంచి పైపులైనుద్వారా ఆర్వోప్లాంటుకు నీటి సరఫరా చేసేందుకు పనులను చేపట్టారు. ఏఈ ప్రభాకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

కాజులూరు: యాజమాన్య పద్ధతులు అనుసరించినట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి వి.అశోక్ అన్నారు. మండలంలోని దుగ్గుదూరు గ్రామంలో పోతు వెంకటలక్ష్మి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. డ్రోన్ సాయంతో మందులు ఏవిధంగా పిచికారి చేయాలో రైతులకు వివరించారు. గ్రామాల్లో శివారు ప్రాంతాలకు సాగునీరు అందడం లేదని పలువురు రైతులు అధికారులకు వివరించారు.

## కొనసాగుతున్న ఏజెంట్ల నిరసన

పిఠాపురం: పిఠాపురం ఎల్ఐసీ కార్యాలయం వద్ద ఏజెంట్లు తలపెట్టిన నిరసన కార్యక్రమం శుక్రవారంతో అయిదోరోజుకి చేరింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణా, సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉన్న రూ.లక్ష భరోసా పాలసీ రద్దు చేయడం అన్యాయమన్నారు.

## 37 సిమెంట్ రోడ్లకు రూ.2.76 కోట్లు

గొల్లప్రోలు: పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలు మండలంలోని 10 గ్రామాల్లో 37 సిమెంట్ రోడ్లు నిర్మించేందుకు రూ. 2.76 కోట్లు మంజూరైనట్లు ఎంపీడీవో స్వప్న, ఉపాధి హామీ పథకం ఏపీవో కొండలరావు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, 15వ ఆర్థికసంఘం నిధులతో గ్రామాల్లో సిమెంటురోడ్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించగా సాంకేతిక మంజూరు లభించిందన్నారు.

## నోటీస్ జారీచేయడం అన్యాయం

**పిఠాపురం:** జనసేన పార్టీ కోసం కష్టపడినా షోకాజ్ నోటీసు జారీ చేయడం అన్యాయమని ఆపార్టీ నాయకుడు పీఎస్ఎన్ మూర్తి అన్నారు. శుక్రవారం పిఠాపురం సూర్యరాయ గ్రంథాలయంలో మాట్లాడుతూ పిఠాపురం అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో జనసేన నుంచి 5గురు సభ్యులను ఎంపిక చేస్తే కనీసం తననూ ఎవరూ సంప్రదించలేదన్నారు. అందుకే నేను కూటమి సభ్యులతో కలిసే నామినేషన్ వేశానన్నారు. అర్బన్‌బ్యాంకు ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించానని క్రమశిక్షణా కమిటీ అధ్యక్షుడు వేములపాటి అజయ్‌కుమార్ తాను నోటీసు జారీచేయడం బాధకరమన్నారు.

## మద్యం దుకాణాలకు వెల్లువలా దరఖాస్తులు

**పెద్దాపురం, తాళ్లరేవు, పిఠాపురం:** పెద్దాపురం సర్కిల్ పరిధిలో శుక్రవారం 19 మద్యం దుకాణాలకు 402 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ సీఐ అర్జున్ తెలిపారు. సర్కిల్ పరిధిలోని పెద్దాపురం, జగ్గంపేట, గండేపల్లిలోని మద్యం దుకాణాలకు మొత్తం 402 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన వివరించారు. ● తాళ్లరేవు, కాజులూరు, కరప మండలాలకు సంబంధించి 17 మద్యం దుకాణాలు కేటాయించగా 435 దరఖాస్తులు వచ్చాయని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ కె.ఈశ్వర్ అన్నారు. ● పిఠాపురం నియోజకవర్గంలోని పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల పరిధిలో మొత్తం 19 మద్యం దుకాణాలకు 359 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ సీఐ శివరామరాజు తెలిపారు.

## సిద్ధమవుతున్న ఓటర్ల జాబితాలు

**గొల్లప్రోలు:** నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితాలు సిద్ధం చేసే పనిలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, వీఆర్వోలు ఉన్నారు. గొల్లప్రోలు మండలంలోని గ్రామాలపరిధిలో ఉన్న పుష్కర కాలువ ఆయకట్టు రైతులను గుర్తించి జాబితాలు రూపొందించే పనులను చేపట్టారు.


తాటిపర్రులోని అపర్ణాదేవి ఆలయంలో..


దుర్గాడ శివాలయంలో 108 డజన్ల గాజులతో లలితాదేవి


గొల్లప్రోలులో బస్టాండు దగ్గర..


గాజులతో అలంకరించిన కనకదుర్గ


కరప: విశేషాలంకరణలో కనకదుర్గాదేవి


పదివేల చిట్టిగాజులతో అపర్ణాదేవికి అలంకరణ


మహిషాసురమర్దనిగా బాలాత్రిపురసుందరి


శ్రీమహాలక్ష్మి అలంకరణలో ఐశ్వర్యాంబిక


48వ డివిజన్ లక్ష్మీగణపతి ఆలయంలో పూజల్లో మహిళలు


కాకినాడ శ్రీపీఠంలో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు


పెదపూడిలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి..


గ్రాంటులో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

# దుర్గాదేవి నమోస్తుతే..!

గొల్లప్రోలు, కరప, పిఠాపురం, పెద్దాపురం, పెదపూడి, సర్పవరం జంక్షన్, కాజులూరు, తాళ్లరేవు, సామర్లకోట, సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: దేవీ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దుర్గాదేవిని పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణం నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పంచారామ క్షేత్రమైన సామర్లకోట చాళుక్య కుమారరామా భీమేశ్వరాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బాలాత్రిపురసుందరి అమ్మవారు గురువారం మహిషాసురమర్దనిగా భక్తులకు దర్శనమిచ్చారు. అధికసంఖ్యలో మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. సహస్ర కుంకుమపూజలు నిర్వహించారు. పిఠాపురం పాదగయ క్షేత్రంలో వేంచేసియున్న రాజరాజేశ్వరి అమ్మవారు మహిసాసుర మర్దనిగా భక్తులకు దర్శనమిచ్చారు. కుక్కుటేశ్వర స్వామి, దత్తాత్రేయ స్వామివార్లకు అభిషేకాలు నిర్వహించారు. శనివారం రాత్రి 6గంటలకు పాదగయ పుష్కరిణిలో హంసవాహనంపై తెప్పోత్సవం, దశమి పూజలు జరుగుతాయి. పెద్దాపురం పట్టణం, రూరల్ గ్రామాల్లోని దుర్గమ్మ, మరిడమ్మ, నూకాలమ్మ దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. కాకినాడ గ్రామీణం రమణయ్యపేట శ్రీపీఠంలోని ఐశ్వర్యాంబిక అమ్మవారు భక్తులకు శ్రీమహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. పీఠాధిపతి పరిపూర్ణానంద సరస్వతి ఆధ్వర్యంలో ఐశ్వర్యప్రాప్తికోసం తులసీ వనస్పతి పూజలు నిర్వహించారు. 100 కోట్ల కుంకుమార్చనలో భాగంగా శుక్రవారం నాటికి సుమారు 90 కోట్లు పూర్తిచేసారు. 40 వేలమంది మహిళలు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు.










## 1098కి సమాచారం ఇస్తే రక్షిస్తాం

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం నేమాం గ్రామంలో శుక్రవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో బాలికలను మాయమాటలతో మోసం చేసే సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకుని జాగ్రత్తగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు తదితర అంశాలపై 1098కి సమాచారం అందిస్తే అన్ని రకాలుగా రక్షణ కల్పిస్తామన్నారు. సీడీపీవో లక్ష్మి, ఇతర అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ పీడీ ప్రవీణ

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

సామర్లకోట గ్రామీణం: కూటమి ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండలంలోని పెదబ్రహ్మదేవంలోని చినరాజప్ప కాలనీలో రూ.60 లక్షలతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే పూజలు చేసి ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామస్థులు, కాలనీవాసులు ఎమ్మెల్యేను సత్కరించారు. తెదేపా మండల కమిటీ అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్, నాయకులు గుమ్మళ్ల రామకృష్ణ, సర్పంచ్ నీలపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.


పి.బి.దేవంలో రోడ్డు నిర్మాణ పనులకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

## ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

| కొబ్బరి (క్వింటాళ్ళలో) | | ధర (రూ॥లలో) |
|---|---|---|
| కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి): | | 11,500 |
| పాతకాయ: | గండేరా | 17,500 |
| | గటగట | 15,500 |
| కొత్తకాయ: | గండేరా | 16,500 |
| | గటగట | 14,500 |
| నీటి కాయ (వెయ్యింటికి): | | |
| పాత (ముక్కుడు) కాయ | | 14,000-15,000 |
| కొత్త (పచ్చి) కాయ | | 13,500-14,000 |
| కొబ్బరినూనె మార్కెట్: | | |
| 15 కిలోలు | | 3,750 |
| కిలో | | 260 |

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

| | |
|---|---|
| ఫారంరేటు | 125-00 |
| రిటైల్ లైవ్ | 147-00 |
| డ్రెస్డ్ | 213-00 |
| స్కిన్‌లెస్ | 243-00 |




## విహారంలో విషాదం..

### సముద్ర తీరంలో యువకుడి గల్లంతు


వినయ్‌కుమార్ గుప్తా (పాత చిత్రం)

తొండంగి: సాగర తీరంలో సేద తీరేందుకు వెళ్లిన ఆ మిత్ర బృందం తీవ్ర విషాదంలో మునిగింది. కుటుంబానికి ఆసరాగా ఉంటూ ఉద్యోగం చేయడానికి రాష్ట్రం దాటి వచ్చిన ఆ యువకుడి ఆశలను కడలి తీరం విషాదంలోకి నెట్టింది. తొమ్మిది మంది బిహార్ రాష్ట్రానికి చెందిన యువకులు తమ విధులు ముగించుకుని సముద్ర తీరానికి వెళ్లారు. స్వీయ చిత్రాలు తీసుకునే సమయంలో ఓ రాకాసి అల అందులోని ఒకరిని లాక్కెళ్లింది. మిగతా మిత్రులు రక్షించే ప్రయత్నం చేసినా ఆ అలల బారి నుంచి గల్లంతైన మిత్రుడ్ని కాపాడుకోలేకపోయారు. ఈ ఘటన కాకినాడ జిల్లా తొండంగి మండలం పెరుమాళ్లపురం సముద్ర తీరంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలివీ.. వినయ్‌కుమార్ గుప్తా (21) పెరుమాళ్లపురం లిఫియస్ ఫార్మా పరిశ్రమలో ఆర్నెళ్లుగా ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. తోటి స్నేహితులతో కలిసి సముద్రంలో స్నానం చేసేందుకు వెళ్లారు. అంతా స్నానం చేస్తుండగా వినయ్‌కుమార్ గుప్తా గల్లంతయ్యాడు. స్నేహితులు లాగే ప్రయత్నం చేసినా రక్షించ లేకపోయారు. సమీపంలో ఉన్న మత్స్యకారులు ఆ యువకుడ్ని కాపాడేందుకు ప్రయత్నించినా అలల ఉద్ధృతికి కనిపించలేదు. విషయం పోలీసులకు తెలపడంతో తీరంలో రెండు బోట్లతో గాలింపుచర్యలు చేపట్టారు. అయినా ఫలితం లేదు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్మోహనరావు తెలిపారు.



























IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE: KAKINADA
**E.P.No.139/2022, ARC No.89/2018**

Between:
**M/s Shriram City Union Finance Ltd., Branch at Kakinada**
Rep. though G.P.A Holder D.Rammohan, Regional Manager, Zonal Office, Rajahmundry ...**Decree Holder**

And

**1.Manugula Narasimha Rao.**
**2.Manugula Malleswara Rao.**
**3.M.Satyanarayana.**

...**Judgment Debtor**

పై నెంబరు గ్రంథము నందు డిక్రీ బాకీ మరియు ఖర్చులు దర్మిలా వడ్డీ మరియు ఇతర ఖర్చులు వసూలు చేసుకునే నిమిత్తం 1వ JDR అయిన శ్రీ మనుగుల నరసింహారావు గారి యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల ఈ క్రింది ఇ.పి.షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీకోర్టు వారు **29.10.2024** తేదీన శ్రీకోర్టు వారి ఆవరణలో ఉదయం 10.30 ని॥ల నుండి బహిరంగంగా వేలం నిర్వహించబడునని, కావలసినవారు శ్రీకోర్టు వారి యెదుట జరుగు వేలం పాటలో పాల్గొని పాడుకోవలసినదిగాను యిందుమూలముగా యావన్మందికి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచటం అయినది. వేలం పాటలో పాల్గొనదలచినవారు తదుపరి వివరముల కొరకు కాకినాడ 4వ అదనపు జిల్లా కోర్టు మరియు నజారత్ వారి ఆఫీసు నందు సంప్రదించగలరు.

**SCHEDULE FILED BY THE DHR**

East Godavari District, previously Kakinada Sub-Registry, presently Sarpavaram Sub- Registry, Kakinada Rural Mandal, Sarpavaram Gram Panchayath, Sarpavaram village. S.Nos:59/3, 60, R.S.No:60/1A and 61, R.C.C roof house and site bearing D.No:3-10 to an extent of 150sq.yards on souther side out of 250sq.yards in middle eastern side out of Ac.0.90cents within the following **boundaries: EAST:** 62.9 feet house of Kona Sriramulu, **WEST:** 62.9 feet house of Maddala Venkata Rao, **NORTH:** 21.6 feet remaining site of vendor, **SOUTH:** 21.6 feet panchayath road.

Value of the schedule property:
**DHR** విలువ: రూ.20,00,000
అమీనా విలువ: రూ.25,00,000
మార్కెట్ విలువ: రూ.15,00,000
**JDR** విలువ: ఇవ్వలేదు

కాకినాడ
11-10-2024

**GSMN స్వామి**, అడ్వకేట్, గాంధీ నగర్, కాకినాడ, సెల్: 9866191397, 7013511357

यूनियन बैंक Union Bank of India
రాజేశ్వరినగర్ బ్రాంచి (25261), లలితానగర్ కాలనీ, రాజేశ్వరినగర్, గైగోల్పాడు జంక్షన్, కాకినాడ

### స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) )

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ , 2002 ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీ సత్యనారాయణ శర్మ జోస్యభట్ల తండ్రి: జె యస్ శర్మ** వారు చెల్లించవలసిన **తేది.30.07.2024** నాటికి బకాయిమొత్తం **రూ.28,03,040.93/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల మూడు వేల నాలభై రూపాయలు తొంభై మూడు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥ సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.30.07.2024 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**

ఋణగ్రహీత మరియు హామీదారులు సదరు బకాయిసొమ్మును తిరిగి చెల్లించడంలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.09.10.2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెక్షన్ 13(8) చట్టం ప్రకారము ఋణగ్రహీత మరియు హామీదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

ముఖ్యంగా ఋణగ్రహీత/హామీదారును మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవీలైనా బకాయిమొత్తం **రూ.28,03,040.93/-** (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల మూడు వేల నాలభై రూపాయలు తొంభై మూడు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

**తనఖావుంచిన ఆస్తి వివరములు**

**యజమాని పేరు:శ్రీ సత్యనారాయణ శర్మ జోస్యభట్ల తండ్రి: జె యస్ శర్మ**

తూర్పు గోదావరి జిల్లా (ప్రస్తుతము కాకినాడ జిల్లా), కాకినాడ సబ్ రిజిస్ట్రీ ప్రస్తుత సర్పవరం సబ్ రిజిస్ట్రీ, సామర్లకోట మండలం, మాధవపట్నం గ్రామం, ఆర్ యస్ నెం. 6/3యఫ్ , యస్ నెం. 782/ & 6/11ఎ, యల్ పి నెం. 53/89 లోని ఫ్లాట్ నెం. 52 నకు **హద్దులు: తూర్పు : జనమంచి యజ్ఞం నారాయణ శర్మ** చెందిన ఫ్లాట్ నెం. 52 లో మిగిలిన స్థలము, **పడమర** : 7అ॥ వెడల్పుగల నీటిపారుదల కాలువ, **ఉత్తరం** : ఫ్లాట్ నెం. 51 లోని స్థలము , **దక్షిణం** : 7అ॥ వెడల్పుగల రోడ్డు.

ప్రదేశం : కాకినాడ
తేది : 09.10.2024

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD
**కాకినాడ శాఖ**
37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001
ఫోన్: 97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in

### స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

**"APPENDIX - IV-A"** (రూలు 8 (6)కు నిబంధన చూడండి)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) నిబంధనతో చదవబడిన ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.**

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖాగా/ఛార్జ్ చేయబడిన సురక్షిత రుణదాత, భౌతిక/నిర్మాణాత్మక (సింబాలిక్) (ఏది వర్తిస్తుందో అది) స్వాధీనం అని సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది. **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా తీసుకోబడిన వాటిలో రికవరి కోసం **13.11.2024** న **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై విక్రయించబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** సెక్యూర్డ్ క్రెడిటర్ ఇ-వేలం మోడ్ ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి. **రూ. 2,00,532/- (అక్షరాల రెండు లక్షల ఐదు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) 07.10.2024** నాటికి. **శ్రీ మేడిశెట్టి గంగాధర్, తండ్రి: సూర్యారావు మరియు శ్రీమతి మేడిశెట్టి లక్ష్మి, భర్త: మేడిశెట్టి గంగాధర్, డి.నెం. 3-64/1, కరకుదురు, రామాలయం వీధి, కాకినాడ-533006.** ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

**ఆస్తియొక్క వివరణాత్మక వివరణ**

నివాస గృహం సందు గల 175.72 చ.గ.లు లేదా 146.92 చ.మీ. విస్తీర్ణంలో పాత డి.నెం. 3-64/1, కొత్త డి.నెం. 3-116, సర్వే నెం. 264, కరకుదురు గ్రామం మరియు పంచాయతీ, పెదపూడి మండలం కాకినాడ రిజిస్ట్రార్ ప్రస్తుత కాకినాడ జిల్లా, పాత తూర్పు గోదావరి జిల్లా. సరిహద్దులు: తూర్పు: 27' అడుగులు - పోలేటి చంటి మరియు చిన్నా కు చెందిన ఆస్తి, పడమర: 30'3" అడుగులు - రోడ్డు, ఉత్తరం: 55'6" అడుగులు - పెమ్మనబోయిన రామకృష్ణ కు చెందిన ఆస్తి మరియు బోనగల రామకృష్ణ ఆస్తి కొంతమేరకు. దక్షిణం: 55' - జుత్తుగ నాగభూషణం కు చెందిన ఆస్తి, మరియు అడబాల రాము కు చెందిన ఇల్లు.

**ఏదైనా ఉంటే ఆస్తిపై భారం:** NIL, **రిజర్వు ధర** : రూ. 14.00 లక్షలు, **EMD:** రూ. 1.40 లక్షలు, **బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం:** Rs.10,000/-. **ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ప్లాట్‌ఫారమ్‌లో ఇ-వేలం తేదీ మరియు సమయం https://www.ebkray.in : తేదీ : 13.11.2024 , ఇ-వేలం కోసం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID** నెం.: IDIB006629519214

**QR CODE**




బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://www.ebkray.in)** ని సందర్శించాలని సూచించారు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి సాంకేతిక సహాయం కోసం దయచేసి **8291220220** కి కాల్ చేయండి. నమోదు స్థితి మరియు ఇఎండి స్థితి కోసం దయచేసి **support.ebkray@psballiance.com** కు ఇమెయిల్ చేయండి. ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ యొక్క ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సందర్శించండి: **https://www.ebkray.in** మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి **పిఎస్‌బి రిలయన్స్ అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను** సంప్రదించు నెం. **8291220220.**
**https://www.ebkray.in** తో వెబ్‌సైట్‌లో ఆస్తికోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లు సూచించబడ్డారు.

ప్రదేశం: కాకినాడ, తేదీ: **11.10.2024.** **Sd/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్**
సంప్రదించండి: 1. కె. శంకరరావు - **9705021291**, 2. డి. రాజేష్ - **9908124506**

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD
**కాకినాడ శాఖ**
37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001
ఫోన్: 97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in

### స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

**"APPENDIX - IV-A"** (రూలు 8 (6)కు నిబంధన చూడండి)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) నిబంధనతో చదవబడిన ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.**


దిగువ వివరించిన స్థిరాస్తి తనఖాగా/ఛార్జ్ చేయబడిన సురక్షిత రుణదాత, భౌతిక/నిర్మాణాత్మక (సింబాలిక్) (ఏది వర్తిస్తుందో అది) స్వాధీనం అని సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది. **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా తీసుకోబడిన వాటిలో రికవరి కోసం **13.11.2024** న **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై విక్రయించబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** సెక్యూర్డ్ క్రెడిటర్ ఇ-వేలం మోడ్ ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి. **రూ. 40,84,284/- (అక్షరాల నలభై లక్షల ఎనభై నాలుగు వేల రెండు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) 09.10.2024 నాటికి. శ్రీ గుత్తుర్తి లోవరాజు మరియు శ్రీ గుత్తుర్తి శ్రీనివాసరావు, చింతకాయలపేట, కె. పెరుమాళ్ళపురం, తొండంగి మండలం, కాకినాడ జిల్లా.** ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

**ఆస్తియొక్క వివరణాత్మక వివరణ**

ప్లాట్ నెం. 236 వద్ద నివాస ఖాళీ స్థలం, సర్వే నెం. 179, డిటిసిపి హైదరాబాద్ ఎల్‌పి నెం.132/89 నందుగల 266.66 చ.గ.లు లేదా 222.95 మీ., రమణయ్యపేట గ్రామము మరియు గ్రామ పంచాయతి, సర్పవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **సరిహద్దులు: తూర్పు:** 60.00 అడుగులు లేదా 18.28 మీ.: ప్లాట్ నెం. 237, **పడమర:** 60.00 అడుగులు లేదా18.28 మీ. : ప్లాట్ నెం. 235, **ఉత్తరం:** 40.00 అడుగులు లేదా 12.19 మీ. : ప్లాట్ నెం.234లో కొంతభాగం మరియు ప్లాట్ నెం. 235లో కొత భాగం. **దక్షిణం:** 40.00 అడుగులు లేదా 12.19 మీ. : 50 అడుగుల వెడల్ప రోడ్డు. అన్ని సౌలభ్యం హక్కులతో.

**ఏదైనా ఉంటే ఆస్తిపై భారం:** NIL, **రిజర్వు ధర** : రూ. 41.30 లక్షలు, **EMD:** రూ. 4.13 లక్షలు, **బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం:** Rs.10,000/-. **ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ప్లాట్‌ఫారమ్‌లో ఇ-వేలం తేదీ మరియు సమయం https://www.ebkray.in : తేదీ : 13.11.2024 , ఇ-వేలం కోసం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID** నెం.: IDIB006586010983

**QR CODE**




బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://www.ebkray.in)** ని సందర్శించాలని సూచించారు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి సాంకేతిక సహాయం కోసం దయచేసి **8291220220** కి కాల్ చేయండి. నమోదు స్థితి మరియు ఇఎండి స్థితి కోసం దయచేసి **support.ebkray@psballiance.com** కు ఇమెయిల్ చేయండి. ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ యొక్క ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సందర్శించండి: **https://www.ebkray.in** మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి **పిఎస్‌బి రిలయన్స్ అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను** సంప్రదించు నెం. **8291220220.**
**https://www.ebkray.in** తో వెబ్‌సైట్‌లో ఆస్తికోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లు సూచించబడ్డారు.

ప్రదేశం: కాకినాడ, తేదీ: **11.10.2024.** **Sd/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్**
సంప్రదించండి: 1. కె. శంకరరావు - **9705021291**, 2. డి. రాజేష్ - **9908124506**